మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 48 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 14- ఫిబ్రవరి- 2025

అన్నీ ఫ్రీగా ఇస్తే ప్రజలు పని చేసేందుకు ఇష్టపడటం లేదు: సుప్రీంకోర్టు

ఉచితంగా రేషన్, డబ్బు ఇస్తుంటే పనిచేసేందుకు ఇష్టపడటం లేదు'! ఉచితాలపై సుప్రంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లి: ఉచితాల పేరుతో ఎన్నికల హామీలు ఇవ్వడంపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉచితాలు ఇవ్వడం ద్వారా ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారని ఆక్షేపించింది. పట్టణ ప్రాంతాల్లోని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణలో జస్టిస్ బీఆర్? గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

'వారిని అభివృద్ధిలో భాగం చేయండి'

మేమూ పింక్ బుక్ మెయింటెన్ చేస్తాం

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తిరిగి చెల్లిస్తామని హెచ్చరిక

సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెడితేనే ముఖ్యమంత్రి భయపడుతున్నారని విమర్శ

రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని మండిపాటు

హైదరాబాద్ : తమ పార్టీ నాయకులను అధికార కాంగ్రెస్ పార్టీ వేధిస్తోందని, తాము కూడా పింక్ బుక్ మెయింటెన్ చేస్తామని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తప్పకుండా తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మిగతా..2లో

రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. కేటీఆర్

పేద రైతుకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా..

- రైతుల ఇళ్ల దర్వజాలు, కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం
- అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని..
- రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని..
- రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో కామెంట్స్ చేశారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని.. రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. అంటూ కేటీఆర్ మండిపడ్డారు. నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వజాలు,

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

త్వరలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుక

సిల్వర్ జూబ్లీ వేడుక, పార్టీ సభ్యత్వ నమోదు, ప్రభుత్వ వైఫల్యాలపై భేటీలో చర్చించే అవకాశం

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 19న పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల మిగతా..2లో

రీసర్వే చేయడం లేదు, వారి కోసం పొడిగింపు: కుల గణనపై మంత్రి పొన్నం ప్రభాకర్

- కుల గణనలో చాలామంది పాల్గొనలేదన్న మంత్రి
- ఈ క్రమంలో 28 వరకు పొడిగించినట్లు స్పష్టీకరణ
- బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనాలని సూచన

హైదరాబాద్: తెలంగాణలో ఈ నెల 16 నుండి 28 వరకు జరిగే కుల గణన రీసర్వే కాదని, సర్వేలో పాల్గొనని

హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..

- హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని
- ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి
- మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు.
- హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని

హైదరాబాద్: మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

- విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందన్న నిర్మలా సీతారామన్
- ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి
- బడ్జెట్?లో తెలంగాణకు అన్యాయం జరగలేదని స్పష్టీకరణ

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తున్న విమర్శలపై ఆమె స్పందించారు. రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యత దక్కిందని ఆమె అన్నారు. బడ్జెట్‌లో బీహార్‌తో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణకు కూడా నిధులు ఇచ్చామని తెలిపారు. తెలంగాణకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చామని ఆమె వెల్లడించారు.

కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణ

వల్లభనేని వంశీ అరెస్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు డీజీపీ కార్యాలయానికి వచ్చామన్న అంబటి

వంశీని కలిసేందుకు భార్య వచ్చినా ఆంక్షలు పెట్టారని ఆవేదన

తమ పార్టీ నేత వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదని, దీనిపై దిగ్భ్రాంతికి గురయ్యామని వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వల్లభనేని వంశీ ఒకటి రెండు కేసుల్లో ముద్దాయిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో కూడా ముద్దాయిగా ఉన్నారని తెలిపారు. ఆ కేసులో ఆయన కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారని తెలిపారు.

ఏపీలోని ఏలూరులో మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ

తొలి కేసు నమోదైందని నిర్ధారించిన వైద్య శాఖ

మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన అధికారులు

ఉభయ గోదావరి జిల్లాల్లో 50 లక్షల కోళ్ల మృతి

ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగుతోంది. ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లు వైద్యశాఖ అధికారులు నిర్ధారించారు. జిల్లాలోని ఉంగుటూరు మండల పరిధిలో కోళ్ల ఫారం సమీపంలో ఉంటున్న వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు తేలింది. దీంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి బర్డ్ ఫ్లూ లక్షణాలు ఉన్న వారిని ప్రత్యేకంగా పరీక్షిస్తున్నారు. శాంపుల్స్ సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. కీలక నేతకు నోటీసులు

సైబరాబాద్: కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు ఇవాళ(గురువారం) నోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు తెలిపారు.

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు..

- విభజనకు ముందు తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం అని..
- కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపట్లేదని స్పష్టం
- కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విభజనకు ముందు తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం అని.. విభజన అనంతరం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.

ఏపీలో తైవాన్ కంపెనీలు - ఆ దేశ ప్రతినిధులతో లోకేశ్ కీలక భేటీ

- తైపేయి ఎకనమిక్ సెంటర్ డైరెక్టర్ జనరల్ రిచర్డ్‌చెన్‌తో లోకేశ్ చర్చలు
- ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల్లో పూర్తి సహకారం అందిస్తామన్న తైవాన్ బృందం
- ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో అగ్రగామిగా ఉన్న తైవాన్ ఆయా రంగాల అభివృద్ధికి వారు
- ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు



రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తైవాన్ సహకారం కోరారు. తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్?తో లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో అగ్రగామిగా ఉన్న తైవాన్ ఆయా రంగాల అభివృద్ధికి వారు తీసుకొచ్చిన పాలసీలు, చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో తెట్కవాన్ కంపెనీల ప్రాతినిధ్యం పెరిగేలా, తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చర్చలు జరిపినట్లు లోకేశ్ వెల్లడించారు. ఆ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం : ఆంధ్రప్రదేశ్?లో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతులు, ఉత్పత్తి, ప్రభుత్వ అందిస్తున్న సహకారం గురించి లోకేశ్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు

వల్లభనేని వంశీ అరెస్టుపై బొత్స స్పందన

- కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని..
- రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని
- నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు.

విశాఖ: వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ పై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు . ఈ సందర్భంగా గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. ఋషికొండ భవనాలు

హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. కీలక నేతకు నోటీసులు

మొదటి పేజి తరువాయి

నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి. కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ క్యాసినోను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

దివంగత ఇందిరా గాంధీ తెలంగాణలోని మెదక్ నుండి పోటీ చేసి గెలిచారని, కానీ అక్కడ రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేసింది ప్రధాని నరేంద్రమోదీ అని ఆమె అన్నారు. సమ్మక్క సారక్క, రామగుండం ప్లాంట్, పసుపు బోర్డు తెలంగాణకు ప్రాధాన్యతాంశాలని ఆమె పేర్కొన్నారు. పసుపు బోర్డును ఇచ్చింది ప్రధాని మోదీయే అని ఆమె అన్నారు.

రీసర్వే చేయడం లేదు, వారి కోసం పాడిగింపు : కుల గణనపై మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటి పేజి తరువాయి

వారి కోసం దీనిని నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇదివరకటి నిర్వహించిన కుల గణన సర్వేలో చాలామంది పాల్గొనలేదని, తమ సమాచారం ఇవ్వలేదని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గడువును ఫిబ్రవరి 28 వరకు పొడిగించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే దేశంలోని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. సర్వేలో పాల్గొనకుండా బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్యం మీద చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ అగ్రనేతలు సర్వేలో పాల్గొనాలని ఆయన సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ బడా వ్యాపారస్తుల పార్టీ అని ఆయన దుయ్యబట్టారు. కుల గణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. సర్వే పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు. రాజకీయ విమర్శల కోసమే బీజేపీ నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ముస్లిం కమ్యూనిటీలోని పేదలు బీసీలోనే కొనసాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బలహీన వర్గాలపై బీజేపీకి నిజంగా ప్రేమ ఉంటే అసెంబ్లీలో బిల్లును అడ్డుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

నిర్వహణపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. సమావేశ నిర్వహణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, అనుబంధ విభాగాల ఏర్పాటు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అంతేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.

అన్నీ ఫ్రీగా ఇస్తే ప్రజలు పని చేసేందుకు ఇష్టపడటం లేదు: సుప్రీంకోర్టు

ఎన్నికలకు ముందు ఉచిత హామీలను ప్రకటించడాన్ని అత్యున్నత ధర్మాసనం తప్పుపట్టింది. ఉచిత రేషన్, ఉచితంగా నగదు ఇస్తున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఉచితాలతో ఏ పనీ చేయకుండానే భోజనం, డబ్బు సంపాదిస్తున్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పేదల పట్ల శ్రద్ధ చూపడాన్ని సమర్థిస్తున్నప్పటికీ ఈ పథకాల ద్వారా లబ్ధిదారులను సమాజంలో ప్రధాన స్రవంతిలో కలపకుండా పరాన్నజీవులుగా మారుస్తున్నామని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. అలాంటి వారికి పని కల్పించినపుడే దేశాభివృద్ధికి దోహదపడతారని వ్యాఖ్యానించింది.

'ఫ్రీ స్కీమ్స్?తో కూలీలు కరవయ్యారు!'

దేశంలో పని దొరికితే చేయడానికి ఇష్టపడకుండా ఉండేవారు చాలా తక్కువ అని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు. దీనిని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. మీరు నాణేనికి ఒకవైపే చూస్తున్నారని జస్టిస్ గవాయ్ అసహనం వ్యక్తం చేశారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినట్టు చెప్పిన ఆయన ఉచిత పథకాల కారణంగా మహారాష్ట్రలో పొలం పనులకు కూలీలు దొరకడం లేదని గుర్తుచేశారు. ధర్మాసనం అహసనం వ్యక్తం చేసిన క్రమంలో పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం కేంద్రం కృషి చేస్తోందని, పట్టణ ప్రాంత పేదలకు ఇళ్లు కట్టించేందుకు యత్నిస్తోందని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. ఇందుకు స్పందించిన ధర్మాసనం పట్టణాల్లో పేదరిక నిర్మూలనకు ఎంత సమయం పడుతుందో కేంద్రం నుంచి తెలుసుకుని చెప్పాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. ఇళ్లు లేని పేదల వివరాలను తమకు సమర్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

ఏపీలోని ఏలూరులో మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ

ఏపీలో మనుషుల్లో బర్డ్ ఫ్లూ వైరస్ కు సంబంధించి తొలి కేసు నమోదైందని అధికారులు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంది. కానూరులో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు ఇప్పటికే నిర్ధారణ కాగా, ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50 లక్షల పైచిలుకు కోళ్లు ఈ వైరస్ తో చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. కొంతకాలం పాటు చికెన్ కు దూరంగా ఉండాలని వైద్య శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. అధికారుల హెచ్చరికలు, సోషల్ మీడియాలో ప్రచారం కారణంగా చికెన్ కొనుగోళ్లు తగ్గడంతో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు పడిపోయాయి.

కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణ

ఈ నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం లేదని భావించామని ఆయన పేర్కొన్నారు. వల్లభనేని వంశీ అరెస్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు డీజీపీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడారు. వంశీని ఎందుకు అరెస్టు చేశారో సరైన కారణం చెప్పలేదని అన్నారు. కుట్రపూరితంగా, అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. తప్పుడు కేసు పెట్టి ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వంశీ టీడీపీ నుండి వైసీపీలోకి రావడంతో చంద్రబాబు, లోకేశ్ కక్ష కట్టారని ఆరోపించారు. ఇది తప్పుడు కేసు అని అందరికీ అర్థమవుతోందని అన్నారు. వంశీని కలిసేందుకు ఆయన భార్య వచ్చినా అనేక ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. దీనిపై డీజీపీకి వినతిపత్రం ఇచ్చేందుకు ఆపాయింట్‌మెంట్ తీసుకున్నామని, కానీ తాము వచ్చాక ఆయన కార్యాలయం నుండి వెళ్లిపోయారని అన్నారు. తమ వినతి పత్రాన్ని ఎవరూ తీసుకోలేదని ఆరోపించారు. వినతి పత్రం తీసుకోకపోవడమేమిటో అర్థం కావడం లేదని వాపోయారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉందని ఆయన అన్నారు. తమ వినతి పత్రాన్ని తీసుకోవడానికి ఎవరైనా వస్తారా? లేక తామే మళ్లీ వచ్చి కలవాలా? అనే విషయం తెలియాల్సి ఉందని అన్నారు.

వల్లభనేని వంశీ అరెస్టుపై బొత్స స్పందన

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ కట్టడాలు.,. నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు.

మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట

సిట్ నివేదికను బయట పెట్టాలి..

రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ఫైల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప,.. చేతల ప్రభుత్వం కాదని

విమర్శించారు. మండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. గత టీడీపీ, వైసీపీ హయంలో భూకుంభకోణంపై వేసిన సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

పేర్ని నాని హౌస్ అరెస్ట్..

కృష్ణాజిల్లా, మచిలీపట్నంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ అరెస్ట్ నేపథ్యంలో డీఎస్పీ రాజా పేర్ని నాని ఇంటికి వెళ్లారు. శాంతి భద్రతల నేపథ్యంలో ఇంట్లో నుంచి బయటకు రావద్దని ఆయనకు విజ్ఞప్తి చేశారు. పేర్ని నాని హౌస్ అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆయన అనుచరులు, వైసీపీ శ్రేణులు నాని ఇంటికి భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో పేర్ని నాని ఇంటి వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

1980 అనే నంబర్ వాహనంలో వంశీ..

వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన విజయవాడ పోలీసులు కృష్ణా జిల్లాకు తీసుకువచ్చారు. పోలీసులకు చెందిన 1980 అనే నంబర్ కాన్వాయ్‌లో వంశీని తీసుకువస్తున్నారు. వంశీపై పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. కృష్ణా జిల్లా నుంచి వంశీని పడమట పోలీస్ స్టేషన్‌కు తీసుకురానున్నారు. కాగా ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, ఎస్‌బీ, ఇంటెలిజెన్స్, స్థానిక పోలీసులు పడమట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పడమట పోలీస్ స్టేషన్ ఇరువైపులా బార్ గేట్లను ఏర్పాటు చేశారు. డీసీపీ పర్యవేక్షణలో ఏసిపి, సిఐలు పోలీసులు అక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రంగం సిద్ధం చేశారు. మరోవైపు ఇప్పటికే వంశీ ప్రధాన అనుచరులు సిఐడి కస్టడీలో ఉన్నారు.

రుణం కట్టలేదని.. ఇంత దారుణమా..: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చిందని కేటీఆర్ అన్నారు. కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతుకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. అయితే కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి

2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు. ఈ సందర్భంగా గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

ఏపీలో తైవాన్ కంపెనీలు- ఆ దేశ ప్రతినిధులతో లోకేశ్ కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి చెప్పారు. ఏపీలో తైవాన్ కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తైవాన్ బృందం తెలిపింది. మనోజ్ఞకు లోకేశ్ ఫోన్ నెంబర్ : జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎలాంటి దగ్గర దారులు ఉండవని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మెయిన్స్ - 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేశ్ అభినందించారు. మనోజ్ఞ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని, ఆమె మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానంటూ మనోజ్ఞకు లోకేశ్ ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో తనకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేశ్ సత్కరించారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత : మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు.

ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది తన ఆలోచన, జాబ్ రెడీ యూత్ ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించాలనేది తన ధ్యేయమని స్పష్టంచేశారు. కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు. నాలుగేళ్ల ఇంజినీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం నాలుగు నెలలు అమీర్ పేటలో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది తన సందేహమన్నారు. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

మేమూ పింక్ బుక్ మెయింటెన్ చేస్తాం: కవిత కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ట్విట్టర్‌లో ఎవరైనా కామెంట్ పెట్టినా, ఫేస్‌బుక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆమె విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్ చేస్తే చాలు పోలీసులు ఇంటికి వచ్చి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ తన జేబులో రాజ్యాంగాన్ని పెట్టుకొని తిరుగుతున్నారని, ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని ఆమె విమర్శించారు. వేధింపులకు సంబంధించి లెక్కలు ఎలా రాయాలో, ఉద్యమాలు ఎలా చేయాలో తమకు జయశంకర్ సార్ నేర్పించారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కార్యకర్తలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

బీసీ బిల్లును కేంద్రానికి పంపించి చేతులు దులుపుకుంది

బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, కేంద్రానికి పంపించి

చేతులు దులుపుకుందని కవిత ఆరోపించారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా, మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరొక బిల్లు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ మేరకు బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును తీసుకు రావాలని కోరారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేనే ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయని ఆమె అన్నారు. జాప్యం చేసి ఇతరులు కోర్టులకు వెళ్లే అవకాశం ఇవ్వవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ ఉద్యమాలతో దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడతామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఇది బీసీలందరి విజయమని ఆమె వ్యాఖ్యానించారు. కుల గణనకు మరోసారి అవకాశం ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఇందుకు నెల రోజుల సమయం ఇవ్వాలని ఆమె సూచించారు.

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు..



గురువారం నాడు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అడ్డుకున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో స్పందించిన నిర్మలా సీతారామన్.. కాంగ్రెస్ ఎంపీల వ్యాఖ్యలను ఖండించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపట్లేదని స్పష్టం చేశారు. తెలంగాణకు రెండు భారీ ప్రాజెక్టులు మంజూరు చేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, మెదక్ జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ నోడ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన విషయం వాస్తవం అని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. తెలంగాణ అప్పుల విషయంలో ఏ పార్టీని నిందించట్లేదన్నారామె. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంపై వివక్ష చూపట్లేదన్నారు. బడ్జెట్‌లో ఏ ఒక్క రాష్ట్రానికి పెద్దపీట వేయట్లేదన్నారు. బడ్జెట్‌కు ముందు అన్ని రాష్ట్రాలను సంప్రదిస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో సుదీర్ఘంగా చర్చిస్తున్నామన్నారు.

తెలంగాణకు ఇచ్చింది ఇదీ..: నిర్మలా సీతారామన్

బీబీనగర్‌లో ఎయిమ్స్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. 2014 నుంచి తెలంగాణలో 2,605 కిలోమీటర్ల మేర హైవేల నిర్మాణం చేపట్టాం. భారత్‌మాల కింద 4 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు నిర్మించాం. ఈ ఏడాది తెలంగాణలో రైల్వేకు రూ.5,337 కోట్లు కేటాయించాం. ఎర్రుపాలెం-నంబూరు, మల్కన్‌గిరి-పాండురంగాపురం మధ్య కొత్త రైల్వేలైన్లు చేపట్టాం. 2014 నుంచి 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వేట్రాక్‌లు నిర్మించాం. తెలంగాణకు ఐదు వందేభారత్ రైళ్లు మంజూరు చేశాం' అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

భక్తి శ్రద్ధలతో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం

వేంపల్లి ::మాఘ పూర్ణమి సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం భక్తీ శ్రద్ధలతో నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ మాఘము అంటే యజ్ఞమని,యజ్ఞ,యాగాలూ, పవిత్రమైన దైవ కార్యాలూ చేయడానికి అత్యున్నతమైనదిగా మాఘ మాసాన్ని పెద్దలు ప్రస్తుతించారన్నారు.అలాంటి మాఘ మాసంలో పరమ విశిష్టమైన రోజు మాఘ పౌర్ణమి.దీన్నే మహా మాఘి అని కూడా అంటారని తెలిపారు.ఈ రోజు చేసే సముద్ర,నదీ స్నానాలు, పూజలు అపారమైన ఫలాలను ఇస్తాయన్నది శాస్త్రవచనమని తెలిపారు.లలితా జయంతి కూడా ఇదే రోజు కావడం మాఘ పౌర్ణమికి ఉన్న మరో ప్రత్యేకత అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పవన్ కళ్యాణ్ పుణ్య క్షేత్రాల సందర్శన దిగ్విజయంగా జరగాలి

జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్

వేంపల్లి :జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాలైన కేరళ , తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 12,13,14 తేదీల్లో పర్యటించి ఆ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను సందర్శించడం జరిగుతుందని చెప్పారు.ఈ మూడు రోజుల పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని దాసరి రవిశంకర్ ఆకాంక్షించారు.తమ నాయకుడు పవన్ కళ్యాణ్ వెన్నుముక లో విప్ లాష్ గాయం తో బాధపడుతున్నా నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించాల్సిన మొక్కుబడులను తీర్చుకోవడానికి ఆరోగ్యం సహకరించక పోయినా ఆలయాలను దర్శించుకోవాలనే సంకల్పంతో వెళుతున్నారని చెప్పారు.అంతేకాకుండా సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణ ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ ఆలయా లు, పుణ్య క్షేత్రాలు దర్శించుకో నున్నారనితెలిపారు. కావున జనసేన కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొనేందుకు అందరూ ప్రత్యేక పూజలు చేయాలని రవిశంకర్ కోరారు.

చీకట్లో చెడుగుడు వీళ్ళని ఆపేది ఎవ్వడు...

గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రే సరిహద్దులు దాటుతున్న చౌక బియ్యం...

చౌక బియ్యానికి భలే మంచి గిరాకీ...

:పీపుల్ డిస్ట్రిబ్యూషన్ స్కీం కింద ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న చౌక బియ్యం అక్రమ మార్గంలో కోట్లు తెచ్చిపెడుతోంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. నెల ప్రారంభమయ్యిందంటే చాలు ఎలక్ట్రికల్ త్రాసు సంచులు వేసుకొని ఈ ముఠాలు గ్రామాల మీద పడిపోతాయి. ప్రజల దగ్గర నుంచి 15 నుంచి 20 రూపాయలతో కిలో లెక్కన ఈ చౌక బియ్యమును కొనుగోలు చేసి 40 నుంచి 50 రూపాయలతో ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాలలో అమ్ముకుంటూ కోట్లల్లో గడిస్తున్నారు ఈ ముఠా నాయకులు. ఈ బియ్యాన్ని సేకరించడానికి ఇతర జిల్లాల నుంచి కూలీలను తెప్పించి,డోన్ కి సంబంధించిన ఓ వ్యక్తి కనుసన్నల్లోనే ఈ వ్యాపారం మొత్తం చాలా పకడ్బందీగా నడుస్తుందని సమాచారం. పగలంతా సేకరించిన చౌక బియ్యాన్ని గార్లదిన్నె మండలంలో అయితే ముంటిమడుగు,కొత్తపల్లి, గుడ్డలపల్లి,కల్లూరు వివిధ ప్రాంతాల్లో దంపు చేసి రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు కాకుండా సరిహద్దులు దాటిస్తున్నారని సమాచారం. ఇందులో కొందరు బడా నాయకుల అనుచరులు,స్థానిక నాయకులు మరియు కొందరు అధికారుల హస్తం కూడా ఉందనే ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమ మార్గంలో సేకరించినచౌకబియాన్ని కొన్ని ప్రాంతాలలో అయితే రైస్ మిల్లుల ద్వారా పాలిసింగ్ చేస్తూ తిరిగి అదే బియ్యాన్ని ప్రజలకు అమ్మతూ సొమ్ము చేసుకుంటూ ఉండడం, అది ప్రజలు గమనించకపోవడం పెద్ద ట్విస్ట్. చూడటానికి అతి చిన్న వ్యాపారంలా కనిపించే ఈ దందా మొత్తం కోట్లు గడించి పెడుతోంది అనడం నమ్మలేని నిజం. 20 రూపాయలకు ప్రజలు అమ్మిన బియ్యాన్ని కొద్దిపాటి పాలిసింగ్ ప్రాసెస్ చేసిన తర్వాత 50 రూపాయలకి తిరిగి అదే ప్రజలే కొంటూ ఉండడం కూడా ప్రజలను ఆశ్చర్యపరిచే మరో నిజముగా చెప్పుకోవచ్చు. ఇంత జరుగుతున్న కేవలం తుతు మంత్రంగానే వీటికి సంబంధించిన తనిఖీలు గానీ చిన్నచిన్న అరెస్టు గాని జరుగుతున్నాయి తప్ప పెద్ద మొత్తంలో జరుగుతున్న ఈ దండాలు కట్టడి చేసేవారు లేకపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ఇలాంటి వాటిని కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొండమీదరాయుడి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శ్రీ కొండమీదరాయుడి స్వామి రథోత్సవ కార్యక్రమంలో తల్లితండ్రులు బండారు రవి కుమార్ ,బండారు లీలావతి గార్లలో కలిసి, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూజలు నిర్వహించి, రథోత్సవాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలకు శ్రీ కొండమీదరాయుడి స్వామివారి కృప, కటాక్షం ఉండాలని, ముఖ్యంగా సకాలంలో వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరుకున్నారు.

డాక్టర్ శైలజ నాథ్ నివాసంలో మర్యాదపూర్వం కలిసిన ముకుందాపురం ఓలేష్

పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపిన దేవరాజ్

గార్లదిన్నె : డాక్టర్ శైలజనాథ్ జగన్ సమక్షంలో వైసిపి పార్టీ లోకి చేరి విజయవాడ నుండి అనంతపురం కు వచ్చిన సందర్భంగా శైలజనాథ్ నివాసంలో కలిసి పూలమాలలో వేసి శుభాకాంక్షలు తెలియజేశారు కష్ట కాలంలోఎప్పుడు తమ అడుగు జడలు నడిచామని ఇప్పుడు కూడా శైలజనాథ్ నాయకత్వంలో ముందుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తమ నాయకుడు అనుసరిస్తామని తెలియజేశారు నాయకులు తూర్పుంటి తిరుపాలు, తూర్పుంటి మీసేవ నరసింహ, తూర్పుంటి నరసింహ, తెలియజేశారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి

అఖిల పక్ష నాయకులు. నారాయణ, సి ఆర్ వి ప్రసాద్..

కడప (కదిలించే వార్త) ఫిబ్రవరి 12 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమతో పాటు నెల్లూరు, శ్రీకాకుళం విజయనగరం జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అభివృద్ధి చేయాలని కోరారు. కడప నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తారీఖున వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం విజయవాడలోనే హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాలు నందు వివిధరాజకీయ పార్టీలు ప్రజాసంఘాల విద్యార్థి యువజన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగిందని తెలిపారు. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాల పైన ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామనాయుడు గారిని కలిసి కరువు పీడత వెనుకబడిన ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలనీ, రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలనీ రాయలసీమలోని ప్రధాని ఆఫీస్ తరలింపుల నిలుపుదల చేయాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్పందించిన మంత్రి ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం అమరావతి పోలవరం తో పాటు వెనుకబడిన నిరంతరం కరువు వలసలతో కాలం వెళ్ళదీస్తున్న రాయలసీమ అదేవిధంగా ప్రకాశం నెల్లూరు వెనుకబడిన ప్రాంతాల సాగు తాగునీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా గాలేరు నగరి వెలుగొండ తెలుగంగ శ్రీశైలం కుడికాలువ సోమశిల హై లెవెల్ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడం ద్వారా 194 మండలాలలో 23 లక్షల 95000 ఎకరాలకు సాగునీరు సుమారు రెండు కోట్ల మంది ప్రజలు తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. వెనుక బడినరాయలసీమ జిల్లాల్లో పాటు నెల్లూరు విజయనగరం శ్రీకాకుళం ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమలను సెయిల్ఆ ధ్వర్యంలో పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా కడప బెంగళూరు రైల్వే లైన్ విజయవాడ వరకు పొడిగించి పూర్తిచేయాలని అన్నారు. ఈ అంశాలు అన్నిటి పైన 20 నాలుగో తారీఖు నుంచి జరుగు బడ్జెట్ సమావేశాలలో చర్చించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి యుద్ధ ప్రాతిపదిగిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక అక్కలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గుర్రప్ప, సుబ్బరాయుడు, సత్తార్, ఆంజనేయులు,శ్రీకృష్ణదేవరాయలు, దాదాపీర్ నాగేంద్ర,రాము పాల్గొన్నారు..

ఉర్దూ స్కూళ్ల పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు తగదు

ఒక కడప జిల్లాలోనే 156 ఉర్దూ పాఠశాలలు మూత

ఉర్దూ పాఠశాలను కాపాడుకోవడం కోసం పోరాటాలకు సిద్ధం కండి

ఆప్ కి ఆవాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ షాజహాన్ సయ్యద్ చాన్ భాష లు పిలుపు..

కడప (కదిలించే వార్త) ఫిబ్రవరి 12 : రాష్ట్రంలో రెండవ అధికార భాషగా ఉన్న ఉర్దూను ఇవాళ కూటమి ప్రభుత్వం మూసేసి దానికి సిద్ధమవుతున్నదని వీటికి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆప్ కి ఆవాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ షాజహాన్ సయ్యద్ చాన్ భాష లు తెలియజేశారు. బుధవారం ఆప్ కి ఆవాజ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1390 ఉర్దూ పాఠశాలలో మూతపడుతున్నాయని అందులో ఒక కడప జిల్లాలోని 156 ఉర్దూ పాఠశాలలో మూతబడుతున్నాయని వారు తెలియజేశారు, కడప నగరంలో ప్రైమరీ స్కూల్స్ 13 యుపిఎస్ స్కూల్లో ఐదు హైస్కూలు నాలుగు ఉన్నాయి ఈ స్కూలును కూడా వేరే స్కూల్లో కలపడానికి ప్రయత్నాలు చేయడం సబబు కాదు అంతేకాకుండా కడప జిల్లాలో ప్రాథమిక స్కూల్ 101 ప్రాథమిక ఉన్నత స్కూల్లో 30 ఉన్నత స్కూల్లో 25 మొత్తం కలిపి 156 ఉర్దూ స్కూల్లు ఉన్నాయి.అంతేకాకుండా ముస్లిం మైనారిటీ లు మాతృభాష ఉర్దూను ఊపిరి తీయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తున్నది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న సాకుతో స్కూల్లను మూసివేసి వేరే స్కూల్లో విలీనం చేసి అప్పటికే ఉన్న ఉర్దూ స్కూల్లో మూసివేసే కుట్ర చేస్తున్నది అని వారు అన్నారు. ఇలా మూతపడటం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ముస్లిం మైనారిటీ పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోతుందని వారు తెలియజేశారు. విద్యా చట్టం ప్రకారం ఉర్దూ స్కూల్లలో పిల్లలు తక్కువగా ఉన్నప్పటికీ కూడా ఆ స్కూల్లను కొనసాగించాలని జీవో ఉందని ఇది తెలియకుండానే కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని వీటిని ఆప్ కి ఆవాజ్ వ్యతిరేకిస్తున్నారని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విలీనం పేరుతో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్రంలో వద్దు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఉర్దూ విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరం లొ అందరికీ టెక్స్ట్ బుక్కులు అందేలా చూడాలని ఆప్ కి ఆవాజ్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నది.

రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే కూటమి లక్ష్యం

మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి

వేంపల్లె (కదిలించే వార్త) ఫిబ్రవరి 12 : వ్యవసాయంతో పాటు పశు సంపద, పాల ఉత్పత్తులు పెంచే దిశగా రైతులను ప్రోత్సాహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొందని మాజీ ఎమెల్సీ, టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముసల్ రెడ్డి గారి పల్లెలో రైతులు నూతనంగా నిర్మించిన మినీ గోకులం షేడ్లను మాజీ ఎమెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచించి ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. విడతల వారిగా అర్హులైన వారందరికి గోకులం షేడ్లను అధికారులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక్కోక గోకులం షెడుకు రూ 2.30 లక్షల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వాటిలో రైతు వాటా కింద 10 శాతం నిధులు వేసుకోవాలని చెప్పారు. పశు సంపద కోసం అర్ధ ఎకరాలో గడ్డి పెంచుకొనేందుకు రైతులకు ప్రభుత్వం విత్తనాలు కూడ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గడ్డిని పెంచుకొనేందుకు ప్రభుత్వం ఖర్చు కూడ రైతులకు ఇస్తుందని చెప్పారు. రైతుల పట్ల నిబద్ధతతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్దేశంతో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గోకులం షేడ్లను నిర్మించుకున్న రైతులకు బిల్లులు కూడ మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి నెల 30 నుండి 50 వరకు గోకులం షేడ్లను మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. గోకులం షెడ్లు మంజూరు కాని వారు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఉపాధి పథకం కింద గోకులం షేడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. రైతు ప్రభుత్వంగా పాలన సాగుతున్నదని కాబట్టి రైతులు కూడ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. వేంపల్లెలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండును కూడ త్వరలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేత ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే టిటిడి కళ్యాణ మండపాన్ని కూడ ప్రారంభించేందుకు పెండింగ్ లో ఉన్న చిన్న, చిన్న పనులను కూడ పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. టిటిడిలో అసంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తన దృష్టికి కూడ వచ్చిందని అలాంటివి జరగకుండా పోలీసులు నిఘా పెట్టాలని కోరినట్లు చెప్పారు. టిటిడి కళ్యాణ మండపాన్ని కూడ ప్రారంభించి టిటిడి ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డితో పాటు పలువురు అధికారులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

వివేకా కేసులో సునీత రాజీలేని పోరాటం

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో వైఎస్ సునీత రాజీలేని పోరాటం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. వివేక హత్య కేసులో పురోగతి లభిస్తుందని చెప్పారు. కడప సబ్ జైలులో దేవిరెడ్డి చైతన్యరెడ్డి వివేక హత్య కేసులో అప్రూవల్ గా ఉన్న దస్తగిరిని కలిశారని చెప్పారు. అందుకు తానే సాక్ష్యం అన్నారు.

వివేకా కేసు నిందితులకు బెయిల్ రద్దు అవుతుందని అనుకుంటున్నానని చెప్పారు.

వైసీపీ ప్రభుత్వ పాలనలో అధికారులను తప్పుదోవ పట్టించి బెయిల్ పొందిన వివేకా హత్య కేసు నిందితులకు చెందిన బెయిల్ ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో సునీతమ్మ పిటిషన్ కూడ వేసినట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం దస్తగిరిని సాక్షిగా తీసుకోవడం తప్పని ఎంపీ అవినాష్ రెడ్డి పిటిషన్ వేశాడని చెప్పారు. దీనిపై దస్తగిరికి, సిబిఐ వారికి నోటీసులు వచ్చినట్లు తెలిసిందన్నారు. వివేక కుమార్తె సునీత ఈ కేసుకు సంబంధించి రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. సునీత ఈ కేసులో విజయం సాధిస్తుందని బీటెక్ రవి ఆశాభావం వ్యక్తం చేశారు.

కల్తీ ఆహారం విక్రయాలు చేస్తే చర్యలు తప్పవూ పుడ్ సేఫ్టీ అధికారి హరిత

వేంపల్లె : ప్రజలకు కల్తీ ఆహారాన్ని విక్రయాలు చేస్తే అలాంటి దుకాణాదారులపై కఠిన చర్యలు తప్పవని పుడ్ సేఫ్టీ అధికారి హరిత హెచ్చరించారు. బుధవారం వేంపల్లెలో కూల్‌డ్రింక్ షాపులు, జ్యూస్ షాపులు, హోటళ్లను పుడ్ సేఫ్టీ అధికారి హరిత ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో జ్యూస్ దుకాణాదారులు కల్తీ లేకుండా విక్రయాలు చేపట్టాలని కోరారు. ఆహార భద్రత చట్టం 2005 నిబంధనలను లోబడి వ్యాపారం చేయాలని కోరారు. ప్రజలకు నిబంధనలకు విరుద్ధంగా కల్తీ ఆహారం కాని, కల్తీ జ్యూస్ లు కాని విక్రయాలు చేయరాదని చెప్పారు. కల్తీ ఆహారం, జ్యూస్ లు విక్రయాలు చేస్తే అలాంటి వారిపై కేసులు కూడ నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి హోటళ్లు యాజమానులు, జ్యూస్ దుకాణాదారులు లైసెన్సులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ నజీర్, పుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

కూడేరు : బ్యాడిగి ,ఇతర రకాల మిర్చి పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మండల రైతు సంఘం నాయకులతో కలిసి వారు బుధవారం కూడేరు మండలం ముద్దలాపురంలో పర్యటించారు. బ్యాడిగి మిర్చి పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. దిగుబడి ఎలా ఉంది. క్వింటా రేటు ఎంత ఉంది అని రైతులతో ఆరా తీశారు. తెగుళ్లతో పంట దిగుబడి బాగా తగ్గిపోవడంతో పాటు దెబ్బతిన్నదని.. రేటు కూడా అంతంత మాత్రమే ఉందని రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి కృష్ణమూర్తిలు విలేకరులతో మాట్లాడారు. రైతులు లక్షల్లో పెట్టుబడి పెట్టి బ్యాడిగి మిర్చి సాగు చేశారు కానీ తెగుళ్లతో ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 10 క్వింటాళ్ల లోపే వచ్చిందన్నారు. వచ్చిన దిగబడి కూడా దెబ్బతింది అన్నారు దీంతో క్వింటా రూ. 3000 లోపే అమ్ముడుపోతుందన్నారు. కాయ బాగుంటే రూ. 11 వేల వరకు పలుకుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడానికి కారణం ఎగుమతులకు అనుమతులు ఇవ్వక పోవడమేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటా మిర్చి రూ.50 వేల తో కొనుగోలు చేయాలని ,ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కరీం, మండల నేతలు నారాయణరెడ్డి ,వెంకటేష్, మల్లికార్జున, ఈరప్ప రైతులు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీలకు చేరిన మాజీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి

గార్లదిన్నె : అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో అనంత వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ గార్లదిన్నె మండలం కన్వీనర్ ఓబిరెడ్డి ఈ కార్యక్రమంలో తాడిపత్రి పెద్దారెడ్డి పిడి రంగయ్య ఆలూరు సాంబశివారెడ్డి బండ్లపల్లి ప్రతాపరెడ్డి వీరాంజనేయులు పాల్గొన్నారు

సింహ వాహనంపై శ్రీ రంగనాధుడు

పులివెందుల : పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవారితో కలిసి సినిమా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ , శశిధర్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉభేదారులకు అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుర ప్రజలు ,ప్రముఖులు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సింహ వాహనంపై కొలువైన శ్రీ రంగనాథుడు పులివెందుల పురవీధులలో సాయంత్రం ఊరేగారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండుగగా వెంకటరమణ ని రథోత్సవం

గోవింద నామస్మరణతో మారుమోగిన పురవీధులు

ప్రత్యేక పూజలు అందుకున్న పుర ప్రముఖులు

పులివెందుల : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో మాఘమాస బ్రహ్మోత్సవాల కార్యక్రమాల లో భాగంగా బుధవారం కన్నుల పండుగగా వెంకటరమణ ని రథోత్సవం ప్రారంభం కాగా పురవీధుల గుండా గోవింద నామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ మరియు ఇతర వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైన వారికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానాన్ని పలికి దుశ్శాలువతో సత్కరించి ఆలయ ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటరమణ ని ఆశీస్సులు అందించారు. అనంతరం వెంకటరమణ రథోత్సవంలో ఆలయ నిర్వహకులు పట్టణ ప్రజలు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని పురవీధుల గుండా గోవింద నామస్మరణ చేస్తూ గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ప్రతి ఇంటి నుండి కాయ కర్పూరాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సిబ్బంది పులివెందుల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

వృద్ధాశ్రమంలో అన్నదానం

లింగాల : పులివెందుల పట్టణ పరిధిలోని చిన్న రంగాపురం సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కొమెర పెద్ద కుళ్లాయప్ప 9వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు ఆయన భార్య వెంకట లక్ష్మమ్మ, కుమారులు కొమెర వెంకట కుళ్లాయప్ప, హరినాథ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందం ఇచ్చిందని, ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో జరిగే శుభాకాంక్షలు ఈ విధంగా వృద్ధాశ్రమంలో నిర్వహించడంతో మానవత విలువ పెరుగుతాయని మంచి తృప్తి సంతోషం కలిగిస్తాయని తెలిపారు మున్ముందు ఆశ్రమం కు మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈ చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోడళ్ళు శిరీష , లక్ష్మీదేవి మనమరాలు, మనమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే యూనియన్ సమస్యలు పరిష్కారం

రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ బాబు

పులివెందుల : ఐకమత్యంతోనే యూనియన్ సమస్యలను పరిష్కరిష్కరించుకుందామని రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ బాబు అన్నారు. ఏపీ ఈ ఈ యు 1104 యూనియన్ 70 సంవత్సరాలు ఆవిష్కరణ ముగించుకొని 76వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా డివిజన్ కార్యాలయంలోని కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ బాబు మాట్లాడుతూ 1104 యూనియన్ నాయకుల తమ సమస్యలను రీజినల్ రీజినల్ కమాస్తేడ్ బడి దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం పులివెందుల డివిజన్ అధ్యక్షతన వహించిన పుల్లయ్య డివిజన్ ప్రెసిడెంట్ తో పాటు రిటైర్డ్ అయిన విద్యుత్ కార్మిక సోదరులు ఎంప్లాయిస్ తో కలిసి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికుల సమస్యల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీం డివిజన్ సెక్రెటరీ సుదర్శన్ అడిషనల్ సెక్రటరీ వేణుగోపాల్ డివిజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమచంద్ర ట్రెజరర్ వెంకటరత్నం లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు

దళితులకు న్యాయం చేయండి..

కడప : పొలతల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ఉపాధిపొందుతున్న దళితులకు జరుగుతున్న అన్యాయంపై తగిన చర్యలు చేపట్టాలని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, బాధితుడు హరికృష్ణలు కోరారు. పెండ్లిమరి మండలం పొలతల పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెండ్లిమరి మండలం గంగనపల్లె గ్రామానికి చెందినవారు మీడియా తో మాట్లాడుతూ తాము గడిచిన 30 ఏళ్లుగా దేవస్థానంలో గత పది సంవత్సరాల నుండి గతంలో ఏ అధికారి తమ పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదన్నారు. కొన్నేళ్లుగా అక్కడ షాపును నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాన ని తెలిపారు. ఇటీవల పూజా సామాగ్రి కొనుగోలుకు సంబంధించి టెండర్లు వేశారని, అందులో తనను పాల్గొనకుండా అక్కడి అధికారి అడ్డుతగిలారని తెలిపారు. అలాగే దళితులమైన మమ్మలను షాపును పెట్టుకొని ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఆ షాపు వల్లనే జీవనో పదన్నారు. లేనియెడల మేము మా పిల్లలు రోడ్డును పడతామని ఆవేదన వ్యక్తం చేశారు కొన్నేళ్లుగా తాను నిర్వహిస్తున్న షాపును తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా పుణ్యక్షేత్రం ప్రాంగణంలో ఇతరులు నిబంధనలకు విరుద్ధంగా పలు షాపులు నిర్వహిస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. కేవలం దళితులపైనే కక్ష్య కట్టి అక్కడ ఉండకుండా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ రాణి, జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫైల్ నేమ్ వైద్య ఆరోగ్యశాఖలో

ఉద్యోగ భద్రత కల్పించండి..

కడప : మా జీవితాలతో ఆడుకోకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏఎన్ ఏం లు ,జిల్లా ఆరోగ్య కేంద్ర శాఖ అధికారి కార్యాలయం ఎదుట ఆందోళన కు దిగారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కడపజిల్లా లో 850 మందిని ఏఎన్ఎం ను నియామకం చేశారు.వీరికి రెండు సంవత్సరాలు తర్వాత పర్మినెంట్ చేస్తామనిరెండు సంవత్సరాలు దాటినా వారికీ గ్రెస్ మార్కులు,వేయిటేజ్ మార్కులు కలుపుతామని ఏ 3 ఏఎన్ఏంలుగా చేర్చారన్నారు.వీరికి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చేటప్పుడు కూడా ఒక నెల తప్పించి సర్వీస్ లో ఇవ్వగా వారు ఒక నెల కోల్పోయారన్నారు. మమ్ములను రెండు డిపార్ట్మెంట్ లకు అనుసంధానం చేయడం వలన మేము ఒకచోట చేస్తే మరో చోట చేయలేదని ఒత్తిడి చేస్తున్నార న్నారు.ఇది సరైంది కాదన్నారు. మాకు న్యాయం చేయాలని కోరారు..

మున్సిపాలిటీ పరిధిలో వరుసగా

వైకాపా కౌన్సిలర్లు టిడిపి పార్టీలోకి చేరికలు

కొద్ది రోజులలోనే పులివెందులలో వైసీపీ పార్టీ ఖాళీ అవడం ఖాయం

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల : కొద్ది రోజుల్లో పులివెందులలో వైసీపీ పార్టీ ఖాళీ అవ్వబోతుందని, మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వైసీపీ కౌన్సిలర్లు వరుసగా రోజుకొకరు టిడిపి పార్టీ వైపు పూర్తిగా చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వైకాపా నాయకులు టిడిపి పార్టీలోకి చేరడం జరుగుతుందని బిటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో ఇటీవలగా నీటి అవసరాల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. క్రిస్మస్ ,జనవరి, సంక్రాంతి పండుగలో క్రిస్టియన్ కాలనీ గుంత బజార్ బాక్రాపురం పలు వార్డులలో, నీళ్లు రాక తీవ్ర అవస్థలు పడ్డారు .. ఇది తెలుసుకున్న ఇన్చార్జి బీటెక్ రవి హుటాహుటిన ఎక్కడ అవసరమైతే అక్కడ బోర్లను వేయించి నీటి సమస్య లేకుండా తీర్చారు మున్సిపాలిటీ టిడిపి చేతిలో లేకున్నా ప్రజల కోసం ముందుకు నడుస్తున్నారు. ఇది మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గమైనప్పటికీ ఇక్కడ రోడ్ల సమస్యలు నీటి సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదని పార్టీపై జగన్ పై నమ్మకం లేకే బీటెక్ రవి నాయకత్వం పై నమ్మకంతో మేం పార్టీలో చేరుతున్నామని, కౌన్సిలర్లు తెలిపారు. రానున్న రోజుల్లో భారీ ఎత్తున చేరికలు ఉంటాయని మరి కొద్ది రోజుల్లో పులివెందుల నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఖాళీ అవుతుందని.ఇద్దరు ముఖ్య మంత్రులుగా చేసిన .. పులివెందులకు ఒరిగింది ఏమీ లేదని .. రోడ్లు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని, తాగి ఎందుకు మీరు కూడా లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని.బోర్లు వేసి తాగునీటి సమస్య తీరుస్తున్నామని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ ఎలాంటి వసతులు కావాలో ప్రజలు ఏమి కోరుకుంటున్నారో అవన్నీ నెరవేరుస్తామని బీటెక్ రవి పేర్కొన్నారు

మహిళలపై చిన్నారులపై జరిగే దాడులను అరికట్టాలి.

మహిళలకు చట్టసభలలో సమాన హక్కులను కల్పించాలి:

అగ్రగామి మహిళా సమితి మొదటి రాష్ట్ర మహాసభలలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వీ.సుందర రామరాజు

కడప : బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలపై చిన్నారులపై రోజురోజుకీ అత్యాచారాలు పెరిగిపోయాయని, వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర్ రామరాజు తెలిపారు.కడప నగరంలోని ఐఎంఏ హాలు నందు అఖిలభారత అగ్రగామి మహిళా సమితి మొదటి రాష్ట్ర మహాసభలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు అరుణ కుమారి అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తలుగా అఖిల్ భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర్ రామరాజు,అఖిల భారత అగ్రగాని మహిళా సమితి జాతీయ కమిటీ సభ్యురాలు డాక్టర్ పి ఎస్ ఆర్ ఎస్ ప్రవళిక హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజురోజుకీ విపరీతంగా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, చిన్నపిల్లలను మొదలుకుని మహిళలపై నిరంతరం అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు. పశ్చిమబెంగాల్లో జూనియర్ డాక్టర్ పైన మానవ మృగాలు అత్యాచారం చేసి హత్య చేస్తే వారిని శిక్షించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని , మహిళలు ధైర్యంగా బయట నడవాలంటే ఆందోళనకు గురవుతున్నారని వారు దుయ్యబట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాక ముందు మాత్రం మా ప్రభుత్వం అధికారం లెక్క రాగానే మహిళలకు పెద్దపీట వేస్తాం, వారిని అన్ని విధాలుగా చైతన్యవంతులను చేసి మంచి భవిష్యత్తు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాత్రం వారిని పట్టించుకోవడంలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 1500 భృతి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ అనేక రకాలైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాత్రం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని ఇప్పుడు చెప్పడం విడ్డూరంగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా నాయకులు కోటపాటి సుబ్బమ్మ, సత్యవతి మాట్లాడుతూ మహిళలకు అటు ప్రభుత్వ రంగంలో మరియు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించి అన్ని రకాలుగా ప్రోత్సహించే కార్యక్రమాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని, చట్టసభలలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని నిర్భయ మరియు దిశ చట్టాలని కాలయాపన చేస్తూ మహిళలను నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై చిన్నారులపై జరిగే దాడులను అరికట్టాలని మహిళలను అన్ని రకాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని లేనియెడల దేశవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, అఖిలభారత అగ్రకానికి సభా రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాయలసీమ కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త పరిజ్ఞానంతో గుండెలో బ్లడ్ క్లాట్స్ తొలగింపు

రాయలసీమలో తొలిసారిగా పెనంబ్రా కాట్ ఆర్ఎక్స్ వినియోగం

45 ఏళ్ల వయసున్న ఇద్దరు రోగులకు నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు

పూర్తిగా రక్తపు గడ్డలతో పూడుకుపోయిన స్థితిలో ఆస్పత్రికి వచ్చిన రోగులు

అనంతపురం, : గుండె రక్తనాళాలు పూర్తిగా రక్తపు గడ్డలతో పూడుకుపోయి, గుండెపోటు వచ్చిన 24 గంటల తర్వాత వచ్చిన ఇద్దరు రోగులకు కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు సరికొత్త, అత్యాధునిక పరిజ్ఞానంతో ప్రాణదానం చేశారు. రాయలసీమతో ఈ సరికొత్త పరిజ్ఞానాన్ని ఉపయోగించి చికిత్స చేయడం ఇదే మొదటిసారి. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ జి.ప్రదీప్ కృష్ణ తెలిపారు. "గుంతకల్లు, తాడిపత్రి ప్రాంతాలకు చెందిన ఇద్దరు 45 సంవత్సరాల పురుషులు ఇటీవల మా ఆస్పత్రికి వచ్చారు. వారిలో ఒకరికి విపరీతంగా పొగతాగే అలవాటు ఉండగా, మరొకరికి కుటుంబంలో గుండెపోట్లు వచ్చిన చరిత్ర ఉంది. వారికి ఇద్దరికీ ముందుగా యాంజియోగ్రామ్ పరీక్ష చేసి చూశాం. ఇద్దరికీ కూడా గుండె రక్తనాళాలు పూర్తిగా రక్తపు గడ్డలతో పూడుకుపోయాయి. వాటికి సంప్రదాయ పద్ధతులలో చికిత్స చేయడం అస్సలు కుదరదు. దాంతో మేం పెనంబ్రా కాట్ ఆర్ఎక్స్ అనే సరికొత్త, అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చికిత్స చేశాం. ఇలా చేయడం ద్వారా ఒక రోగికి రక్తపు గడ్డలు తొలగించిన తర్వాత అసలు స్టెంట్ కూడా వేయాల్సిన అవసరం రాలేదు. ఆయనకు రక్తనాళంలో ఉన్న పూడిక పూర్తిగా తొలగిపోయింది. మరొక రోగికి మాత్రం రక్తపు గడ్డలు తొలగించిన తర్వాత 70శాంతం బ్లాక్ ఉండడం వల్ల స్టెంట్ వేయాల్సి వచ్చింది. ఇద్దరూ పూర్తిగా కోలుకోవడంతో వారిని డిశ్చార్జి చేశాం. సాధారణంగా ఇలాంటి అత్యాధునిక పరికరాలను ఉపయోగించడం ఈ ప్రాంతంలో చాలా అరుదుగా ఉంటోంది. గతంలో వేరే అవయవాలకు సంబంధించి ఇలాంటి చికిత్సలు చేసినా, గుండె రక్తనాళాల పూడికకు చేయడం రాయలసీమలోనే ఇదే మొదటిసారి. పెనంబ్రా కాట్ ఆర్ఎక్స్ పరికరాన్ని ఉపయోగించి చికిత్స చేయడం ఇప్పటివరకు బెంగళూరు, హైదరాబాద్ లాంటి పెద్దపెద్ద నగరాల్లోనే ఉంది. రాయలసీమ వాసులు ఇప్పుడు ఇలాంటి సమస్యలకు అక్కడివరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చి, ఇక్కడున్న నిపుణుల సాయంతో అత్యాధునిక వైద్యం పొందొచ్చు" అని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ జి.ప్రదీప్ కృష్ణ వివరించారు.

వేసవిలో తాగునీటి సమస్య రానివ్వం..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

పీఏబీఆర్ జలాశయం, ముద్దలాపురం వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

నగరానికి మరో 16 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది

నీటి వ్యాపారంపై స్పెషల్ డ్రైవ్ లు ఉంటాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, : గత ప్రభుత్వంలో వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య కనిపించేదని కానీ ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని పీఏబీఆర్ జలాశయంతో పాటు ముద్దలాపురం పంపు హౌస్ ను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు రాధాకృష్ణ, నరసింహలతో కలిసి క్షేత్రస్థాయిలో ఉన్న లోటుపాట్ల గురించి ఆరా తీశారు. పిఏబిఆర్ జలాశయంలో నీరు ఎంత మేర ఉంది, ముద్దలాపురం వాటర్ ప్లాంట్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్న అంశాల గురించి తెలుసుకున్నారు. పైప్ లైన్, వాల్స్, మోటార్ల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య కనిపించేదని సరైన నిర్వహణ లేక లీకేజీలు, మోటార్ల మరమ్మతులు ఉండేవని అందుకే తాము ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరానికి ప్రస్తుతం ఉన్న 61 ఎం.ఎల్.డి ప్లాంట్ తో పాటు అదనంగా మరో 16ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిందని ఇకనుంచి నగరంలో రెండు రోజులకు ఒకసారి వచ్చే కాలనీల్లో కూడా ప్రతిరోజు నీరు సరఫరా అవుతుందన్నారు. ప్రస్తుతం రెండు మోటార్లు నిరంతరాయంగా పనిచేస్తున్నాయని అవి ఎలాంటి సమయంలో అయినా మరమ్మతులకు గురైతే, అదనంగా మరో రెండు మోటార్లు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా 770 హెచ్.పీ మోటర్ కూడా అందుబాటులో ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ లో 3.5 టిఎంసిల నీరు ఉందని.. నగరానికి 1 టిఎంసి నీరు సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని సాగు, తాగునీటి సమస్య ఎక్కడా లేకుండా ఆయన చర్యలు తీసుకుంటున్నారన్నారు. కొందరు మినరల్ వాటర్ పేరుతో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నీటి విక్రయాలు చేస్తున్నారని ఇలాంటి వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ఇకనుంచి స్పెషల్ డ్రైవ్ లు ఉంటాయని.. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాంజినేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట

గుర్తింపు సంఖ్య చేయించుకోవాలి

వ్యసాయాధికారి రమేష్

లింగాల : లింగాల మండలంలోని ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. అందులో భాగంగా మండల వ్యసాయాధికారి రమేష్ ఇప్పట్ల ,అక్కులగారి పల్లె గ్రామాలలో జరుగుతున్న రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. అని ఆయన అన్నారు.కాబట్టి రైతు సోదరులందరు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ప్రతి ఒక్క రైతు నమోదు చేసుకోవాలని తెలియచేశారు. రైతులు వారి యొక్క ఆధార్ నెంబర్ ,ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ , పట్టాదారు పాస్ బుక్ తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకుడాల, ఇప్పట్ల, రైతు సేవ కేంద్ర సిబ్బంది మౌనిక, హరిసిల్ప, రైతులు పాల్గొన్నారు.

బి సి బాలికల వసతి గృహంలో

పలు అభివృద్ధి కార్యక్రమాలు

ప్రారంభించిన శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి

టి డి పి హయాంలోనే విద్యా ప్రగతి.

పులివెందుల : పులివెందుల మండలం, నల్లపురెడ్డి పల్లి గ్రామంలోని బి సి బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్ మరియు నీటి బోర్ కు శంకుస్థాపన చేసి పనులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమి రెడ్డి ఉమాదేవి ప్రారంభించారు. శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో పులివెందుల మండలం, నల్లపురెడ్డి గ్రామంలోని బి సి బాలికల వసతి గృహం మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. బీసీ బాలికల వసతి గృహం కాంపౌండ్ వాల్, నీటి బోర్ పంపు కు, టాయిలెట్స్ మరమ్మత్తుల కోసం, కిటికీ మెస్ ల కోసం, డోర్ రిపేర్ల కోసం, ఫ్యాన్లు, కాంపౌండ్ వాల్ చుట్టూ వీధి లైట్లు మరియు చిన్న చిన్న మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నేటి చిత్రంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. హాస్టల్లో చదివే ప్రతి విద్యార్థి రక్షణ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది బాధ్యత. మీ మీద నమ్మకంతో విద్యార్థుల తల్లితండ్రులు హాస్టల్స్ లలో వదులుతున్నారు. వారిని కంటికి రెప్పలా చూసుకోవలసిన బాధ్యత మీదని ఆమె పేర్కొన్నారు. భోజనం, త్రాగునీరు, వసతుల ఏర్పాట్లలో రాజీ పడొద్దని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.మీకు ఏ అవసరం వచ్చినా... ఏం కావాలన్నా... నాకు ఒక్క కాల్ చేస్తే మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని విద్యార్థులకు ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ టి రామాంజనేయులు , వార్డెన్ లింగాల సుజాత నాయకులు శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, కందుకూరి మహేష్, వల్లెపు రమేష్, మేకల హరీష్, నల్లపురెడ్డి పల్లె టిడిపి నాయకులు మరియు అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను బాదడం లో వైకాపా, టిడిపి దొందూ దొందే.

మందు బాబులను కూడా వదల లేదు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి

పులివెందుల అర్బన్ : ధరలు,చార్జీలు,పన్నులు పెంచి ప్రజలను బాదడం లో,వైకాపా, టిడిపి దొందూ దొందే. జగన్ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారుల పై దాదాపు 25,000 కోట్ల రూపాయల అదనపు భారం మోపింది. 2 సార్లు ఆర్టీసి చార్జీలు పెంచి దాదాపు రు 900 కోట్ల అదనపు భారం ప్రయాణికులపై మోపింది. పెట్రోల్, డీజల్ పై అదనపు వ్యాట్, రోడ్డు సెస్ విధించి దాదాపు రు 80,000 కోట్ల అదనపు భారం మోపింది.చెత్త పన్ను వేసింది. ఇసుక ధర పెంచింది. మద్యం ధర పెంచింది. ఆస్తి పన్ను పెంచింది. ఈ విధంగా జగన్ ప్రభుత్వం దాదాపు 2 లక్షల 40 వేల కోట్ల అదనపు భారం ప్రజలపై మోపింది. మేము అధికారంలోకి వస్తె అదనపు భారం మోపం.ఇంకా తగ్గిస్తాం అని టిడిపి కూటమి ఎన్నికల ముందు,ఎన్నికల సందర్భంగా చెప్పింది. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు.కూటమి అధికారంలోకి వచ్చింది.8 నెలలయింది.బాదుడు కార్యక్రమం ప్రారంభించింది. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది.గ్రామాలు,పట్టణాలు,నగరాలలో భూములు,స్థలాలు నిర్మాణాలపై ,రేకుల షెడ్లు,మట్టి ఇళ్లపై కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచింది. ఇటీవలనే మద్యం ధరలు సీసా పై రు 10 పెంచింది.త్వరలో యూజర్ చార్జీలు వేయబోతోంది.జీఎస్టీ పై 1శాతం వరద సెస్ వేయబోతొంది. బాదుడు కార్యక్రమం తప్పదని ముఖ్య మంత్రి చెప్పారు. ఇది నమ్మించి మోసగించడమే.మాట తప్పడమే .ఈ విషయమై కూటమి ప్రభుత్వం పునరాలోచించాలి.

శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల జేఈఈ మెయిన్స్ విజయకేతనం :-

పులివెందుల : 11వ తేదీ మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ విజయదుందిబి పులివెందుల పట్టణంలో మరి ఏ కాలేజీ సాధించలేని ఫలితాలను సాధించుటలో అగ్రగామిగా నిలుస్తున్నదని గర్వంగా చెబుతున్నాము. శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీ జేఈఈ మెయిన్స్ నందు ఎస్. హర్షద్ అలీ కి 90. 38 పర్సంటైల్ తో పులివెందులలో టౌన్ టాపర్ నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి, లక్ష్మీనారాయణ , మహేంద్ర అధ్యాపక బృందం అభినందించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఏ. నారాయణరెడ్డి ,డైరెక్టర్ ఏ. నీరజ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్ మరియు నీట్ లలో సాధించడానికి విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించడానికి 2025 -2026 విద్యాసంవత్సరం నుండి నూతన విద్యా విధానంలో భాగంగా బాలబాలికలకు వేరువేరు కాంపస్, హాస్టల్ వసతితో మరియు ఆకాశ్ విద్యాసంస్థల వారి అనుసంధానంతో కోచింగ్ ఇప్పించి మంచి రిజల్ట్ తెప్పించుటకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వివరణ..

కడప : పొలతల దేవస్థానంలోషాపుల వేలంలో వేరే వారికి దక్కిందని వారికి స్థలాన్ని అప్పగించాలని పెండ్లిమర్రి మండలం గంగనపల్లి కి చెందిన కృష్ణ దౌర్జనానికి దిగి బెదిరింపులకు దిగుతున్నారని ఈఓ కృష్ణ నాయక్ తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయంలో గతం లో పటాలు షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే ఈ సంవత్సరం నిర్వహించిన వేలం పాటలో వేరే వాళ్ళు పాట దక్కించు కున్నారన్నారు.నిబంధనల మేరకు ఖాళీ చేయాల్సిన కృష్ణ ఖాళీ చేయ కుండా,రాజకీయాలు పులిమి నేను షాపు తొలగించనని, ఏమన్నా అంటే నేను గిరిజనుడను అంటూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. మేము నిబంధనలు మేరకు విధులు నిర్వహిస్తున్నామన్నారు. మాకు ఎవరిపై చిన్న చూపు లేదన్నారు.

రీ సర్వే పనులను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి.

సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం, : రీసర్వే పనులను పూర్తిపారదర్శకంగా నిర్వహించాలనిసంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం రీ సర్వే జరుగుతున్న పామిడి మండలం లోని కాలాపురం గ్రామం మరియు గార్లదిన్నె మండలం లోని కల్లూరు పైలెట్ గ్రామాలలో రీ సర్వే పనులను సంయుక్త కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే నిర్వహించే బృందం ప్రతి రోజు గ్రామంలో నిర్ణీత సమయంలో రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు.రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మరియు మండల సర్వేయర్ లు సమన్వయంతో పనిచేస్తూ రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.రీ సర్వే నిర్వహించే సందర్భంలో గ్రామ సరిహద్దులు , బ్లాక్ సరిహద్దులు , ప్రభుత్వ స్థలాలు సరిహద్దులను పక్కగా నిర్ణయించాలన్నారు.రీ సర్వే గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు వారికి ఉన్న సందేహాలను సైతం నివృత్తి చేయాలన్నారు.విధిగా రీ సర్వే చేయు పొలముల సమాచారము రైతులకు ముందుగా తెలిపి వారి సమక్షంలోనే సర్వే పనులు నిర్వహించాలన్నారు. అలాగే పనులు ప్రతి రోజు నిర్వహించి ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించి వాటిని కూడా సరి చేయాలన్నారు.సంబంధిత తహసీల్దారులు ప్రతిరోజు రీ సర్వే పనుల మీద సమీక్ష నిర్వహించాలని మరియు ఏవైనా సమస్యలు ఉన్నచో వాటిని వెంటనే ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించవలసిందిగా సంయుక్త కలెక్టర్ సూచించారు.అలాగే రీ సర్వే పనుల యందు అలసత్వం వహించినచో వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని అందరూ సమన్వయంతో పనిచేసి రీ సర్వే విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ సహాయ సంచాలకులు రూపుల నాయక్,పామిడి తహసిల్దార్ శ్రీధర్ మూర్తి ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలు విలీనంపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన మంత్రి సవిత.

పెనుకొండ: పెనుకొండలోని ఆర్ బి, అతిథి గృహము నందు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారులతో కలసి నియోజకవర్గంలోని పాఠశాలలో విలీనంపై మండల విద్యాశాఖ అధికారులతో చర్చించి ఏ పాఠశాలను మూత వేయకుండా తల్లిదండ్రుల యొక్క సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలని,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సమితమ్మ మండల విద్యాశాఖ అధికారులకు పాఠశాలలో విలీనంపై జాగ్రత్త వహించాలని విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క అభిప్రాయము పరిధిలోకి తీసుకోవాలని కోరారు.

అమరావతి : 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు.

అమరావతి, **(కదిలించే వార్త) ఫిబ్రవరి 12 :** బడ్జెట్ రూపకల్పనపై సీఎం నారా చంద్రబాబునాయుడుతో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారుల భేటీ. బడ్జెట్ రూపకల్పన చేపడుతోన్న విధానాన్ని సీఎం చంద్రబాబుకు వివరిస్తోన్న మంత్రి పయ్యావుల. ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీ-బడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తోన్న మంత్రి కేశవ్. ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీ-బడ్జెటరీ సమావేశాలు ముగిసినట్టు సీఎంకు చెప్పిన ఆర్థిక మంత్రి. కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తోన్నట్టు వివరించిన పయ్యావుల. ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్నట్టు సమావేశంలో పయ్యావుల వెల్లడి. కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పూర్తి స్థాయిలో ప్రవేశపెడుతోన్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తోన్న ఏపీ ఆర్థిక శాఖ.

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

గుత్తి, : సేవాఘడ్ లో ఈనెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాఘడ్ లో నిర్వహించే సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలపై శవాగడ్ ట్రస్ట్ సభ్యులు మరియు ఆయా శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 13 నుండి 15వ తేదీ వరకు సమన్వయంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సేవాఘడ్ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లును చేయాలన్నారు. ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడానికి సేవాఘడ్ వద్ద బృందాలను నియమించాలన్నారు. సేవాఘడ్ వద్ద అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడానికి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరుగా ఏర్పాటు చేయాలని, జనరేటర్లను ఏర్పాటు చేయాలని,విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. సేవాఘడ్ వద్ద వచ్చే భక్తులకు త్రాగునీరు, తాత్కాలిక కుళాయిలు, వాటర్ ట్యాంక్‌లను, ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో గుంతకల్లు, గుత్తి మున్సిపల్ కమిషనర్లుతో, పంచాయతీ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బందితో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు, 104 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య %ఉ% ఆరోగ్య అధికారులకు సూచించారు. శిశు సంక్షేమ శాఖఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేయాలని, అలాగే పాలు అవసరమైన పిల్లలకు అందించే విధంగా చూడాలని, భోజనం చేసే ప్రాంతాలలో తాగునీటి సౌకర్యం కల్పించాలని, అలాగే తాగునీటి ట్యాంకులను ఉంచాలని, సేవాఘడ్‌కు వచ్చే భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించేందుకు ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేయుటకు అధికారులు, ట్రస్టుసభ్యులు సమన్వయం చేసుకుంటూఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు రెడ్డి, డిఎల్ డిఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, సంత్ సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీచేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, : విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీచేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం గార్లదిన్నెలో మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించనున్న కంటి అద్దాల పంపిణీ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 14వ తేదీన విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీచేసే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలోని గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖమాత్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమానికి సంబంధించి నోడల్ అధికారిగా అసిస్టెంట్ కలెక్టర్ వ్యవహరిస్తారూ. స్టేజి ఏర్పాటుకు సంబంధించి ఆర్ అండ్ బి ఎస్ ఈ తో కలిసి సమన్వయం చేసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమం ప్రోటోకాల్ సంబంధించి గార్లదిన్నె తహసిల్దార్ ,నీటి వసతి,పారిశుద్ధ్య ఏర్పాట్లను స్థానిక ఎంపీడీవో లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పనులపై అశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్ ను పంపిస్తున్నట్లు పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ తెలిపారన్నారు. వారితో సమన్వయం చేసుకొని మినిట్ టు మినిట్ ప్రోగ్రాంను తయారు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే కార్యక్రమం నిర్వహణ ప్రాంతంలో స్క్రీనింగ్ స్టాల్ ను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా డాక్టర్ సైదన్నను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్న యుద్ధ ప్రాతిపదికన పనులను వెంటనే చక్కగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి,డిఈఓ ప్రసాద్ బాబు, ఎంఈఓ చంద్రనాయక్,స్థానిక ఎంపీడీవో యోగానంద రెడ్డి, తహసిల్దార్ ఈరమ్మ, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురము జిల్లాలో ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

కనీస మద్దతు ధర తో పంటలను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, (: అనంతపురము జిల్లాలో ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి. ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోవ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి ప్రైమరీ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులను ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులు తప్పనిసరిగా ప్రతి నెల రెండవ బుధవారం జరిగే ప్రైమరీ సెక్టర్ సమీక్ష సమావేశంలో పాల్గొని వారి వారి డిపార్ట్మెంట్ సంబంధించిన అన్ని కార్యక్రమాలు తెలియజేయ వలసిందిగా ఆదేశించారు.జిల్లాలో కనీస మద్దతు ధరతో కంది పంటను ఎటువంటి సమస్యలు లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జొన్న పంట, పప్పు సెనగ మరియు వేరుశనగ పంటలను కనీస మద్దతు ధరతో కొనుగోలు కొరకు అనుమతి తీసుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేసినటువంటి ఫలితాలను తెలియజేసే సాయిల్ హెల్త్ కార్డులను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల కార్యక్రమంలో రైతులకు అందజేసి ఎరువుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. .గ్రామాల్లో ఉన్నతాధికారులు మరియు ప్రజా ప్రతినిధుల పర్యటన సందర్భంలో సాయిల్ హెల్త్ కార్డ్స్ లను వారి చేతుల మీదగా రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో కౌలు రైతులు గుర్తించి కౌలుదారున్ని హక్కు పత్రం ఇచ్చి వారికి ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే వారికి నెలలోపు పంట రుణాలను కూడాఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతపురం జిల్లా ఉద్యానవన పంటల సాగుకు అనుకూలమైనది కావున నీటి వసతి కలిగినటువంటి రైతులకు ఉద్యానవన పంటలు సాగు చేసే విధంగా ఉద్యానవన పంట ప్రణాళికలను తయారుచేసి అమలు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దేశంలోని అధిక దిగుబడి మరియు ఆదాయం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపిఎమ్ఐపి ద్వారా రాయితీపై ఇచ్చేటువంటి బిందు సేద్య పరికరాలను ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమం నందు ఎంఓయూలు చేసినటువంటి కంపెనీ మరియు ఆ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కంపెనీలతో మాట్లాడి జిల్లాలో వారి యొక్క కార్యక్రమాలు అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సి ఎం అప్లికేషన్ ద్వారా పంటల మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తక్కువ ధర ఉన్నప్పుడు కనీస మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ యందు అమలవుతున్న అన్ని రకాల పథకాలను పాడి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఏపిసిఎన్ఎఫ్ లో ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతినెల రెండవ బుధవారం లో ప్రైమరీ సెక్టార్ మీటింగ్ జరిగిన తర్వాత కమిటీ మీటింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖలు కలిసి ప్రతి రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని,తద్వారా భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయశాఖఅధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారుఈ సందర్భంగా ఉద్యాన శాఖ 2025 డైరీని, ప్లాంట్ డాక్టర్స్ డైరీ 2025ను, ఏపీ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఓ అరుణకుమారి, ఏపీ మార్క్ఫెడ్ ఏడి పెన్నేశ్వరి,ఆత్మ పీడీ మద్దిలేటి, సిరికల్చర్, పశుసంవర్ధక శాఖ ఏడి,ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ

ఆత్మకూర్ /: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రేవూరి ప్రభాకర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ ఎ ా న ం బ , ్ ా తి తెలియజేశారు.అనంతరం ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులుపాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన ఎం జె పి విద్యార్థులు

ఆత్మకూర్/ : నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ పోటీలలో జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు నర్సంపేట పట్టణంలో నిర్వహించిన నేషనల్ కరాటే టోర్నమెంట్ లో పాల్గొన్నారు. కటాస్, స్పారింగ్, నాన్ చాక్, పోటీలలో మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. వారందరినీ ప్రిన్సిపాల్ దామెరా అనిత, వైస్ ప్రిన్సిపాల్ వి అనిత, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఛాంపియన్ షిప్ కప్పును అందుకున్న విద్యార్థులకు, కోచ్ సుమను అభినందిం చారు. అలాగే విద్యలో కూడా రానించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు.

అనంతపురం ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాలలో, ఫిబ్రవరి 14 జాబ్ మేళా.

అనంతపురం : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్,మరియు డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా ఫిబ్రవరి నెల 14 తేదిన శుక్రవారం స్థానిక అనంతపురం ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర రెడ్డి మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి .వి. ప్రతాప రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో 1.లోకల్ సర్వీస్ మెబైల్ యాప్ 2.అక్షయ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వారు జాబ్ మేళా లో పాల్గొంటున్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి, ఇంటర్, ఐటి ఐ,మరియు డిగ్రీ పాస్ అయిన 18 సం" నుండి 35 సం" మధ్య వయస్సు కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు (8317520929).

నిషేధిత గుట్కాలను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

సీఐ సంతోష్

ఆత్మకూర్/ : ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను అక్రమంగా రవాణా చేస్తున్న మహమ్మద్ మోహినుద్దీన్ ను పోలీసుల అరెస్టు చేశారు. బుధవారం ఆత్మకూరు సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ మోహినోద్దీన్ గత కొంతకాలంగా ప్రభుత్వ నిషేధించిన గుట్కాలను, అంబర్,పాన్ పరాకులను అక్రమంగా కిరాణా షాపులో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని పోలీసు సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకున్నారన్నారు. మోహినుద్దీన్ నుండి 7948 రూపాయల విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు

వెండి పథకాన్ని సాధించిన విద్యార్థినీ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసిన

కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్

అనంతపురం రూరల్, : స్థానిక రుద్రంపేట రోడ్డు లో గల పీవీకెకె ఇంజనీరింగ్ కళాశాల నందు మొదటి సంవత్సరం చదువుతున్న . కరణం శుహృత సింహ ఫిబ్రవరి 9న విజయవాడ నందు వారియర్స్ షో తోకన్ అసోసియేషన్ మరియు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో అండర్ 21 క్యాటగిరి నందు పాల్గొని వెండి పథకాన్ని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్, విద్యార్థిని దృశ్యాలువతో ఘనంగా సన్మానించి, భవిష్యత్తులో విద్యార్థి ఉన్నతికై ఎలాంటి సహాయ సహకారాలనైనా కళాశాల నుండి అందిస్తామని తెలుపుతూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగ అధిపతి . టి. లక్ష్మి నరసప్ప, . కె. కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.

కరువు ప్రాంతం సస్య శ్యామలం చేయడమే,ఈ ప్రభుత్వ లక్ష్యం.

విజన్ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ శాఖ మంత్రి సవితమ్మ.

పెనుకొండ, : రాయల సీమ రాళ్ల సీమగా మారినా కరువు ప్రాంతం సస్య శ్యామలం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర చేనేత శాఖ మంత్రి, సవిత పేర్కొన్నారు. బుధవారం గొల్లపల్లి రిజర్వాయర్ కు ఆమె గంగ పూజ చేశారు. ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో మంత్రి మాట్లాడుతూఈ రిజర్వాయర్ ద్వారా సాగు నీరు, త్రాగు నీరు అందించడానికి వీలుగా కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందని ఆమె అన్నారు. ప్రతి నెల పెన్షన్ ఒకటో తేదీ తేదీన 4000 రూపాయలు అందజేస్తున్నామని. దేశంలోనే ఏ రాష్ట్రంలో ఇది అమలు చేయలేదని తెలిపారు ఒకటో తేదీన ఆదివారం వస్తే లేదా అంత కు ముందు రోజే ఎన్టీఆర్ భరోసా ద్వారా వివిధ సామాజిక భద్రత పెన్షన్లు అందజేయడం జరుగుతోందని తెలిపారు త్వరలో తల్లికి వందనం పథకం, మహిళలకు ఉచిత బస్సు , రైతు భరోసా మిగతా సంక్షేమ పథకాలు తెలుగు దేశం ప్రభుత్వం అందించడం జరుగుతోందని మంత్రి సవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తొలి సంతకం మెగా డిఎస్ పెట్టడం జరిగిందని త్వరలో మెగా డిఎస్సి లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవలను వెడల్పు చేయడానికి సుమారు 3650 కోట్ల రూపాయలు నిధులతో పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతూ ఉందని తెలిపారు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవ ద్వారా వరకు కుప్పం వరకు నీళ్లు ఇవ్వడానికి కార్యక్రమాలు చేపడుతున్నామని పోలవరం ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు ఒకపక్క పోలవరం ప్రాజెక్టు పనులు మరొకపక్క అమరావతి రాజధాని పనులు శరవేగంగా జరుగుతూ ఉన్నాయని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరకు ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం ద్వారా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం ఉన్న నిరుపేదలందరికీ గృహ నిర్మాణం అందజేయడం జరుగుతుందని మంత్రివర్యులు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి, సాకే శైలజానాథ్ కామెంట్స్..

అనంతపురం, : హామీల అమలు కు పవన్ కళ్యాణ్ ఎందుకు బాధ్యత తీసుకోరు సనాతన ధర్మం అంటున్న పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేయరా టీడీపీ కూటమి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింది ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు.అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూ చంద్రబాబు జారుకునే యత్నం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియలేదా?– మాజీ మంత్రి శైలజానాథ్

జిల్లా సమాచార హక్కు సంఘం మరియు తాడిపత్రి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

తాడిపత్రి పట్టణ ఏ ఎస్ పి. రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ . గౌస్ భాష.

ఎస్సై . వారి చేతులతో క్యాలెండర్లను ఆవిష్కరింప చేయడం జరిగినది

తాడిపత్రి (:అనంతపురం జిల్లా , తాడిపత్రి పట్టణ ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి. ఐపీఎస్ గౌస్ భాష. ఎస్సై వారి చేత , మన తాడిపత్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం, క్యాలెండర్లను ఆవిష్కరింప చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్

గౌరవ అధ్యక్షులు

కోటే గంటి నబి రసూల్, తాడిపత్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం. అధ్యక్షులు: టంగుటూరి వెంకటేష్. నాయి బ్రాహ్మణ అధ్యక్షులురామకృష్ణ సంఘం గౌరవ అధ్యక్షులు : బ్రహ్మయ్య ఆచారి. కన్వీనర్ : వెంకటసుబ్బయ్య . ఉపాధ్యక్షులు : దీకే హుస్సేన్ పీరా . సెక్రెటరీ : మస్తాన్. ట్రెజరీ: ఆనంద్ రావు. . తాడిపత్రి పట్టణ కార్యవర్గ సభ్యులు : త్రాల్ల పొద్దుటూరు. హుస్సేన్ పీరా. దస్తగిరి భాయ్. బాబా ఫక్రుద్దీన్. తెలంగాణ ఆంధ్ర మీడియా అబ్దుల్ రజాక్. మరియు బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు

వైఎస్సార్ సీపీ నేత, ప్రభుత్వ విద్యా మాజీ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి కామెంట్స్....

అనంతపురం : విలువలు, విశ్వసనీయత కు మారుపేరు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ కే దక్కుతుంది.హామీల అమలులో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు చిత్తశుద్ధి లేదువైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది.టీడీపీ కూటమి అరాచకాలపై నిత్యం పోరాటాలు చేస్తూనే ఉంటాం అని ఆలూరు సాంబశివారెడ్డి, పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి కామెంట్స్.

అనంతపురం, : పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు తగదు,ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట కొనసాగిస్తుంది. శాంతి భద్రతల నిర్వహణలో చంద్రబాబు సర్కార్ విఫలం ప్రజల గొంతుకను అణచివేసేందుకు పోలీసులను ఉపయోగించుకుంటున్నారు. వైఎస్సార్ సీపీ నేతలు కార్యకర్తలపై అక్రమ కేసులు, వేధింపులు తీవ్రం కక్షసాధింపు చర్యలు మానుకుని ఇచ్చిన హామీలను అమలు చేయండి.

అనంతపురం జిల్లా (విద్యాశాఖ)లో జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

జీవి ఉజ్వల్ రాష్ట్ర అధ్యక్షుడు

రిజర్వేషన్ పరిరక్షణ సమితి – యువజన విభాగం

అనంతపురం, : అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న అవకతవకలు, అక్రమ నియామకాలు, లంచాల వ్యవహారాలు, మరియు కులపక్షపాత ధోరణులపై మీ దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నాం. పేద విద్యార్థుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను కొందరు అధికారుల ముఠా స్వాహా చేస్తున్నారని, ఇందుకు సంబంధించి అనేక పత్రికలలో ఇప్పటికే వివరణాత్మక కథనాలు ప్రచురితమయ్యాయని గమనించగలరు.

1. డీసీఈబీ నిధుల దుర్వినియోగం

గతంలో జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి గారి హయాంలో, పరీక్ష విభాగం జిల్లా అధికారి గోవింద్ నాయక్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి, లక్షలాది రూపాయలను డీఈఓకి అందించినట్లు అనేక ఆరోపణలు వెలువడ్డాయి. ఈ వ్యవహారం పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చినా, ప్రాథమిక దర్యాప్తును తూతూ మంత్రంగా ముగించి, ఆ తర్వాత మరొక జిల్లాకు చెందిన అధికారులతో విచారణ జరిపినప్పటికీ ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాస్పదం.

2. విచారణలో అక్రమ రాజీ అక్రమ నియామకాలు

వివిధ దర్యాప్తుల అనంతరం, గోవింద్ నాయక్ స్వయంగా విచారణ అధికారులతో మాట్లాడి, తన పై అధికారులను రక్షించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పరస్పర లాభదాయక ఒప్పందాల ద్వారా విచారణను తారుమారు చేసి, వాస్తవాలను దాచి, తన అక్రమాలను మరుగున పెట్టినట్లు పత్రికలు రాసినప్పటికీ, ఇప్పటి వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గమనించాలి.

3. విద్యాశాఖలో కులపక్షపాతం నియామకాల్లో అక్రమాలు

గోవింద్ నాయక్, తన పదవిని ఉపయోగించి, జిల్లాలోని విద్యాశాఖ పరిపాలనను పూర్తిగా తన చేతుల్లోకి తీసుకుని, కేవలం అగ్రవర్ణాలకు మద్దతుగా వ్యవహరిస్తున్నట్లు అనేక సంఘాలు, పత్రికలు ఆరోపిస్తున్నాయి. గతంలో ఏపీవోగా ఉన్న నాగరాజును, మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ రూల్స్ ప్రకారం రిలీవ్ చేయకుండా కొనసాగించటం. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని %లూలూ%గా నియమించడం, ఆ నియామకాన్ని పత్రికల్లో అవినీతి ఆరోపణలు వచ్చిన తర్వాత రద్దు చేసుకోవడం. కోర్టు వివాదంలో ఉన్న పోస్టింగ్‌ను తనకు అనుకూలంగా ఉండే వ్యక్తికి కేటాయించడం. నియామకాల్లో రూల్స్‌ను పక్కన పెట్టి తన వర్గానికి మాత్రమే లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం.

4. బలహీన వర్గాలపై వివక్ష లంచాల వ్యవహారం

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రూల్స్, చట్టాలు కేవలం కొందరికే వర్తిస్తున్నాయి. బలహీన వర్గాలకు అనుకూలమైన నిర్ణయాలను నిర్లక్ష్యం చేయడం, కానీ అగ్రవర్ణాల కోసం కొత్త రూల్స్ సృష్టించడం అన్యాయం కాదు అంటే మరేమిటి?

మా డిమాండ్లు:

1. గోవింద్ నాయక్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అసలు నిజాలను బహిర్గతం చేయాలి. 2. పేద విద్యార్థుల నిధులను దుర్వినియోగం చేసిన వారికి కఠిన శిక్షలు విధించాలి. 3. జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న కులపక్షపాత నియామకాలను రద్దు చేసి, అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా న్యాయం చేయాలి. 4. ఇప్పటి వరకు జరిగిన అక్రమాలపై ద్వారా సమగ్ర విచారణ జరిపించాలి. 5. బదిలీలు, నియామకాల్లో పారదర్శకత తీసుకురావాలి రూల్స్ అందరికీ సమానంగా వర్తించేలా చూడాలి. ఈ అంశంపై మీ వైఖరిని వెల్లడించి, తగిన చర్యలు తీసుకోవాలని మా రిజర్వేషన్ పరిరక్షణ సమితి కోరుతోంది అన్నారు.

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలి.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పై నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలి.

హిందూపురం నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలను జాబితా రీ వెరిఫికేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, : హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారుల ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో లోని కోర్టు చాంబర్ నందు హిందూపురం శాసనసభ నియోజకవర్గ విజన్ ప్రణాళిక అమలపై, పి జి ఆర్ ఎస్, హౌసింగ్ లేఅవుట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ, నియోజకవర్గం అభివృద్ధిపై ప్రణాళికలు, నియోజకవర్గాలలో జి సి సడి పి పి,వివిధ పాఠశాలల విలీనంపై, పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకుని, స్థానిక ఎమ్మెల్యే సలహాలు తీసుకొని రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్ జి ఒ,లతో సమన్వయం చేసుకుని నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించాలి స్వర్ణాంధ్రఏ2047 ఇప్పటికే జిల్లా కార్యాచరణ ప్రణాళికను రూపొం దించిన డేటాను బుక్ చేసి, నియోజకవర్గ విజన్ ప్రణాళికను రూపొందించడానికి పుస్తకం ఆధారంగా డేటాను సిద్ధం చేసుకోండి హిందూపురం నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక లు అమలు చేయండి స్వర్ణాంధ్రఏ2047 పది సూత్రాలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. వ్యవసాయం అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవారంగం, పర్యాటక రంగం తదితర రంగాలపై కార్యాచరణ ప్రణాళికను ప్రణాళికను అర్థం చేసుకోవడం. వృద్ధి రేటులో 15% సాధించడానికి ప్రణాళిక అమలు చేయాలని పేర్కొన్నారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో టిడ్కో మరియు గృహాల కోసం ప్రభుత్వ భూమి లభ్యతను గుర్తించాలి అందుకు అధికారులు సంబంధిత ప్రభుత్వ భూమి ఎంత ఉన్నదో నివేదికలు శనివారం లోపు అందజేయాలని అధికారులు ఆదేశించారు.గృహనిర్మాణం, లబ్ధిదారుల గుర్తింపు మరియు గృహ స్థలాలకు ఎంత మంది లబ్ధిదారులు అవసరమో ధృవీకరించడానికి మరియు గృహ స్థలాల కోసం వివరణాత్మక డేటాను పట్టిక రూపంలో సమర్పించాలి అని హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఇళ్ళు నిర్మించడానికి భూసేకరణ కోసం ప్రతిపాదనను సమర్పించాలి. గతంలో జారీ చేయబడిన అన్ని గృహ స్థలాలు మరియు గృహాల వివరణాత్మక డేటాను ఉంచాలి. హిందూపురం నియోజకవర్గం లోనిఅందరూ, ఎమ్మార్వోలు ఎంపీడీఓ లు మరియు మున్సిపల్ కమిషనర్లు పీజీర్స్,ఫిర్యాదుల నాణ్యమైన వాటిగా పరిష్కరించాలని తెలిపారు అన్ని ఫిర్యాదులను సరైన స్పీకింగ్ ఆర్డర్‌లో మూసివేయాలి. మళ్ళీ పరిష్కారం ఇచ్చిన తర్వాత ఆ ఫిర్యాదును తిరిగి తెరవకూడదు. డి ఆర్ డి ఎ,పెన్షన్ల చెల్లింపుపై ఎటువంటి ఫిర్యాదులు ఉండకూడదు.పెన్షన్ల పంపిణీలో అధిక వ్యత్యాసాలు ఉన్న లేపాక్షి మరియు చిలమత్తూరు మండలాల ఎంపీడీఓ లు. సంబంధిత మండలాలను ధృవీకరించి నిశితంగా సమీక్షించుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, హిందూపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డీఈవో కిష్టప్ప, హౌసింగ్ ఫీడ్ వెంకటనారాయణ, జి ఎస్ డబ్ల్యూ అధికారి సుధాకర్ రెడ్డి, ఎంపీడీవోలు నరసింహమూర్తి, శివకుమార్, రమణమూర్తి, ఎంఈఓ నాగరాజు, లేపాక్షి ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి, హిందూపురం ఎమ్మార్వో, చిలమత్తూరు ఎమ్మార్వో, టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధారాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగులకు తెలుగు భాషా శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవ సభను మహబూబ్ నగర్ లో ఘనంగా నిర్వహణ,

హాజరైన జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి.

మహబూబ్ నగర్, : హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం మహబూబ్నగర్పరిధిలో హిందీ భాషా ప్రాంతాల నుండి పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులు, ఉద్యోగులకు ప్రాంతీయ భాష తెలుగులో ' ప్రావీణ్యత పొందడంకొరకు తెలుగు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. దీనిలో భాగంగా ప్రారంభోత్సవ సభను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం మహబూబ్నగర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమమునకు అతిథులుగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, కన్వీనర్ శృతికాంత్ భారతీ, న్యాయసలహదారులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది జె. వెంకటరామ నరసింహారెడ్డి, తెలంగాణ హిందీ ప్రచారసభ సెక్రటరీ మరియు శిక్షణ అధ్యాపకులు ఏ.కె. రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్ నగర్ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ మేనేజర్ ఆర్.సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ మేనేజర్ బి. శ్రీనివాసమూర్తి, సెంట్రల్ కార్యాలయం ముంబై అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వివేకానంద్ హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా అతిథులకు స్వాగతం పలకడం జరిగినది. అతిథులు తెలుగు భాష గొప్పదనం గురించి తెలియజేస్తూ హిందీ భాషా ప్రాంతాల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి, తెలుగు భాష అనర్హలంగా మాట్లాడడానికి చాలా ఉపయోగపడుతుందని ఈ యొక్క శిక్షణా కార్యక్రమమును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్ నగర్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఉద్యోగులు, సద్వినియోగం చేసుకోవాలని తద్వార తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ పనిచేసిన ఖాతాదారులతో బ్యాంకు వ్యవహారాలు. సులభతరమవుతాయని తెలిపారు. శిక్షణా కార్యక్రమం బాధ్యతలు స్వీకరించినందున యూనియన్ బ్యాంకు అధికారులు హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ 1935వ సంవత్సరంలో ఏర్పడి లక్షల మందికి హిందీ భాషతో పాటు ప్రాంతీయ భాషలు కూడ నేర్పించడమే కాకుండా వేలమందిని హిందీ టీచర్లుగా, లెక్చరర్లుగా తీర్చిదిద్ది ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించిందని యూనియన్ బ్యాంకు వారు తమకు ఇచ్చిన బాధ్యతలను సఫలీకృతం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. తమకు ఈ బాధ్యతను అప్పగించినందుకు యూనియన్ బ్యాంకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు లలితో పాటు సభ శివలింగం గౌడ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజ్ లను యథావిధిగా కొనసాగించాలి.

ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే ప్రభుత్వం వైద్య విద్య కు ప్రాధాన్యత ఇవ్వాలి.

ముఖ్యమంత్రి గారికి, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి. వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.



అనంతపురం, : గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ లను పూర్తి చేయండి. ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత ఇది ఎవరి సొంతం కాదు. వ్యక్తి గత ద్వేషాలకు వెళ్లకుండా గత ప్రభుత్వంలో ప్రజల కోసం తీసుకొన్న మంచి నిర్ణయాలను కొనసాగించండి. ప్రజలకు నష్టం కలిగే వాటిని రద్దు చేయండి.ముక్యంగా వైద్యం చాలా ముఖ్య మైన అంశం ఇందులో రాజకీయము వద్దు. ఇప్పటికే రాష్ట్రంలో సరైన వైద్యం లేక తెలంగాణకు, కర్ణాటక రాష్ట్రంకు ఎన్నో ఇబ్బందులు పడి వెళు తున్నారు. ఇలా అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితి కూడా మనం చూస్తా వున్నాం. ఎందుకంటె సకాలంలో వైద్యం అందక పోవడం ఒక కారణం అయితే, పక్క రాష్ట్రంకు వెళ్లి వైద్యం చేయించు కోలేక పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణం గాలిలో కలిసి పోతుంది. ఇలాంటి పరిస్థితి లో రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్ లను కొనసాగిస్తే ఇంకా పెద్ద ఎత్తున వైద్యులు ప్రజలకు అందుబాటులోకి వస్తారు. ప్రజల కు సకాలంలో సరైన వైద్యం కూడా అందుతుంది. ఇది ప్రభుత్వంకు భారం కాదు. ఎందుకంటె మూడు లక్షల కోట్ల బడ్జెట్ లో రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే కాలేజ్ నిర్మాణాలను పూర్తి చేసే బాధ్యత తీసుకొంటుంది. ఇది ప్రజా సంక్షేమ కోసం అమలు చేయండి. లేదా కొన్ని తోక పత్రికల వార్తలను పరిగణలోకి తీసుకొని పాలనా కొనసాగిస్తే ప్రజా తిరుగుబాటు చూడా వల్సి వస్తుంది. అందుకే ముఖ్యమంత్రి గారికి పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమము దృష్టిలో పెట్టుకొని మెడికల్ కాలేజ్ లను కొనసాగించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు పోతుల నాగరాజు, ఇది ఒక సామాజిక బాధ్యతగా భావించి పత్రిక ముకంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యుడు మృతి...

నివాళులు అర్పించిన ఉమామహేశ్వర నాయుడు...

కళ్యాణదుర్గం, : అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రూరల్ మండలం పాలవాయి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు బోయ వెంకటేశులు మృతి చెందగ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భవిష్యత్తులో మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేసి ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, మాజీ ఎంపీటీసీ రామాంజినేయులు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, రేవన్న గౌడ్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్యప్ప,తిమ్మగానపల్లి మల్లి,గాజుల రాము, పాతన్న,సత్తి,సన్నీ, నాగభూషణ,తదితరులు పాల్గొన్నారు...

పాఠశాలలు విలీనంవిద్యాశాఖ అధికారులతో సమీక్షించిన మంత్రి సవిత .

పెనుగొండ : పెనుకొండలోని అతిథి గృహము నందు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారులతో కలసి నియోజకవర్గంలోని పాఠశాలలో విలీనంపై మండల విద్యాశాఖ అధికారులతో చర్చించి ఏ పాఠశాలను మూత వేయకుండా తల్లిదండ్రుల యొక్క సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సమితమ్మ మండల విద్యాశాఖ అధికారులకు పాఠశాలలో విలీనంపై జాగ్రత్త వహించాలని విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క అభిప్రాయము పరిధిలోకి తీసుకోవాలని కోరారు.

రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ. కోయ ప్రవీణ్ ఐపియస్..

రాయచోటి, : రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ. కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపియస్ తో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల వివరాలు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిధిలోని నేరాల సంఖ్య, స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఫిర్యాదు దారులతో గౌరవ మర్యాదలతో ప్రవర్తిస్తూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేయాలని పోలీసులకు సూచించారు. ప్రతివారం మహిళా పోలీసులతో కలిసి పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలు, మహిళలపై జరిగే నేరాలు, ఆన్ లైన్, సైబర్ మోసాలు, వైట్ కాలర్ నేరాలు తదితర విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.అపార్ట్మెంట్ లు, షాపుల్లో సి.సి కెమెరాల ప్రాముఖ్యత వివరించి వాటిని అమర్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు , మహిళా పోలీసులు బాగా పనిచేసి లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు రాజీ, పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సూచించారు. ట్రాఫిక్ , ఈ చలాన్ ల పెండెన్సీ ని తగ్గించే విధంగా చూడాలన్నారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ .యం.వెంకటాద్రి, రాయచోటి రూరల్ ఇన్స్పెక్టర్ ఎన్, వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ తులసిరామ్, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, శ్రీనివాస్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర

అనంతపురం : స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా, అనంతపురం ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయంలో సుమారుగా 10 ఏళ్లకు పైగా నిలిపివేయబడి ఉన్న మరియు ఎటువంటి క్రైమ్ కేసులు లేనటువంటి 67 వాహనాలను తుక్కు కింద వేలం వేయడం జరిగింది. ఈ వేలం లో అనంతపురం, ప్రొద్దుటూరు, గుంటూరు వంటి ప్రాంతాలకు చెందిన 24 మంది వేలం దారులు పాల్గొన్నారు. 3,68,000 రూపాయలు మరియు 66,240 జిఎస్టి తో కలిపి మొత్తం 434240 కు పై 67 వాహనాలను వేలం వేయడం జరిగిందని ఉపరవాణా కమిషనర్ ఎం వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. వేలం కార్యక్రమానికి ముందు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వేలం దారులకు మరియు లైసెన్స్ అభ్యర్థులకు గుడ్ సమారిటన్ చట్టంపై అవగాహన కల్పించడం జరిగిందని ఈ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సురేష్ నాయుడు, ఇన్స్పెక్టర్ సునీత, పరిపాలన అధికారులు కామరాజు, రాకేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల నియంత్రణ పేరుతో జరిగిన అవినీతిపై చర్యలు తప్పవు

15 రోజుల్లో నగరంలో కుక్కల నియంత్రణకు చర్యలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

17వ డివిజన్ లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం

6నెలల్లో క్లీన్ అనంత దిశగా అడుగులు వేస్తున్నామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

కూటమి ప్రభుత్వం వచ్చాక 25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో కుక్కల పేరుతో 45 లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఖచ్చితంగా దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 17 డివిజన్ లో ఆయన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి అధికారులు, స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలో వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఇక్కడ కనీసం చిన్న పని కూడా చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 25 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. నాలుగు పంచాయతీల పరిధిలో ఆరున్నర కోట్ల రూపాయలతో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. నగరంలో కుక్కల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని 15 రోజుల్లో ఇందుకు సంబంధించిన పనులు మొదలవుతాయన్నారు. మరోవైపు జాతీయ రహదారి పనులు సరిగా చేయలేదని ఎక్కడ చూసినా వంకర టింకర రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. క్లాక్ టవర్ వద్ద కూడా రోడ్డు సమస్య ఉందని దానికి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మణికంఠ బాబు, సికిందర్, పోట్ల వేణు, నాగేశం నాయుడు, నాగరాజు, హరి ప్రసాద్, సాయి ఈశ్వరి, మాజీ కార్పొరేటర్లు సరిపుటి రమణ, రాజారావు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, ముస్తాక్, ఎన్.బి.కె శ్రీధర్, తాటి మధు, ఇస్మాయిల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం అభివృద్ధికి

5 లక్షల వెయ్యినూట16 రూపాయలు గుంటకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అందించడం జరిగింది

కసాపురం : శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం లో ప్రథమ వార్షికోత్సవాలు పురస్కరించుకొని స్వామివారి విగ్రహ ప్రతిష్ట జరిగి సంవత్సరం కాలం అయినందువలన 5 రోజుల బ్రహ్మోత్సవాలలో మహా సుదర్శన హోమం లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం గ్రామ రథోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా

జరిగినది అనంతరం గుంటకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్లకు సేవకు ఆలయ అభివృద్ధి కొరకు 5.01.116 లక్షల వెయ్యినూటపదహార్లు రూపాయలు ఇవ్వడం జరిగినది అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉపాలయాల సందర్శించి పూర్ణకుంభంతో సన్నాయిమేల తాళాలతో ఎమ్మెల్యే జయరామ్ కి ఆలయ ట్రస్ట్ ద్వారా తరుపున స్వాగతం పలుకుతూ సుదర్శన మహా సుదర్శన హోమం లోపూర్ణహతి అనంతరం ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త అయిన తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులకు5.01.116 లక్షల వెయ్యినూట16 రూపాయలు ఎమ్మెల్యే జయరాం కుటుంబ సభ్యులతో కలిసి అందజేయడం జరిగినది ఇంత పెద్ద ఎత్తున రాతి దేవస్థానం నిర్మించి మహా క్షేత్రాన్ని నెలకొల్పినందుకు ఆలయ వ్యవస్థాపకులకు ధర్మకర్తలైన దంపతులకు సన్మానం చేయడం జరిగినది ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పవిత్రమైన దేవస్థానం నిర్మించి ఎంతో మందికి ఆధ్యాత్మిక దైవ జ్ఞానాన్ని పెంపొందిస్తున్నందుకు దేవస్థానములో స్వామిఅమ్మవారిని చూస్తూ ఉంటేచూస్తుంటే ఎంతో తేజస్వంతంగా ఎంతో మనసుకి తెలియని ఆనందాన్నిస్తుందని ఈ దేవస్థానం

తిరుపతిలో వెంకటేశ్వర స్వామి చూసినట్లుగా ఉందని అంతటి క్షేత్రం

ఉంటుందని అన్నారు అనంతరం పరశురాముడు మాట్లాడుతూ చాలా సంతోషం జయరామ్ అన్నగారు ఆలయ అభివృద్ధిలో భాగస్వామి అయినందుకు ఎమ్మెల్యే అన్నా వదినలను స్వామి అమ్మవారి పట్టు వస్త్రాలతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది కుటుంబ సభ్యులకు అందరికీ లక్ష్మీనారాయణ స్వామి కృపా కటాక్షాలు ఉంటాయని ఉండాలని మనసారా దేవుని కోరుకుంటున్నాము అలాగే పట్టణ ప్రముఖులు పెట్రోల్ బంక్ అధినేత దేవేంద్రప్ప దేవి దంపతులు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా 5.01.116 లక్షల వెయ్యినూట16 రూపాయలు ఇవ్వడం స్వామి అమ్మవార్ల వస్త్రాలతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు ఇవ్వడం చేయడంజరిగినది వీరికి వీరి కుటుంబానికి లక్ష్మీనారాయణ దివ్య ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను పట్టణ ప్రముఖ డాక్టర్ శివాని లక్ష్మీనారాయణ దంపతులు నిత్య అన్నదాన సేవకు ఒక లక్ష 16 రూపాయలు ఇవ్వడం

వీరికి స్వామి అమ్మవారి జరిగింది దంపతులకు సన్మానం చేసి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది కుటుంబానికి ఆ దేవదేవుని

ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం మల్లికార్జున సైకిల్ స్టోర్ రామకృష్ణ లక్ష్మీదేవి దంపతులు ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం ఇవ్వడం జరిగినది ఇనుగూరు శంకర్ నారాయణ దంపతులు ఇటుకల బట్టి లక్ష్మన్న దంపతులు జితేంద్ర మేదర సంఘం డాక్టర్ రమణా దాదాపుగా 30 మంది పైగా ముందుకు రావడం జరిగినది ఈరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందినందుకు ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మనూరు శ్రీనివాసులు గుమ్మనూరు నారాయణస్వామి నాయకులు కార్యకర్తలు బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయం ట్రస్ట్ కమిటీ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు స్వామి అమ్మవారి భక్తాదులు మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొనడం జరిగినది.

10ఎకరాలు ఉన్న రైతుకు కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లు వచ్చేలా చూస్తాం

రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ

3మండలాల రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ

కోళ్ల పెంపకం యూనిట్లు కూడా అందజేత

పరిటాల కుటుంబం గురించి మరోసారి మాట్లాడితే ఊరుకునేది లేదు

ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో వైసీపీ శ్రేణులు పడవద్దన్న పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గం,: అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతంలో రైతులకు డ్రిప్పు స్ప్రింక్లర్లు ఎంతో అవసరమని.. అందుకే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా వీటిని సబ్సిడీపై అందించేలా చూస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల రైతులకు సబ్సిడీపై మంజూరైన డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేశారు. మూడు మండలాలకు చెందిన 840 మంది రైతులకు ఇవి మంజూరు కాగా.. బుధవారం రోజు 214 మంది రైతులకు వీటిని అందజేశారు. వీటి విలువ రెండు కోట్ల 60 లక్షలు ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఇందులో అనంతపురము రూరల్ మండలంలో 195 మందికి, ఆత్మకూరు మండలంలో 314 మందికి, రాప్తాడు మండలంలో 331 మంది రైతులకు వీటిని మంజూరు చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, అధికారులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. మరోవైపు ఈ మూడు మండలాలకు చెందిన రైతులకు పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను కూడా మంజూరు చేశారు.అనంతపురం రూరల్ మండలంలో 54మందికి, ఆత్మకూరు మండలంలో 55 మందికి, రాప్తాడు మండలంలో 20మందికి చొప్పున మొత్తం 129మందికి మంజూరు

చేశారు. వీటిని అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రిప్పు, స్ప్రింక్లర్లను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవి మంజూరు కాక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు

ఎన్నికల చివరి ఏడాదిలో అరకొరగా మంజూరు చేశారన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తోందన్నారు. అయితే ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ ఉంటుందని 10 ఎకరాలు ఉన్న రైతుకు 70% సబ్సిడీ ఉందన్నారు. 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా త్వరలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు 90శాతం సబ్సిడీపై మంజూరు చేసే విధంగా చేస్తామని సునీత అన్నారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా చాలా ఆదాయం ఉంటుందని... ఇంటి వద్దనే ఉండి ఉపాధి పొందవచ్చన్నారు. ఒక యూనిట్ విలువ 6వేలు కాగా సబ్సిడీ రూ.3600 అందిస్తున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఇది పూర్తిగా రైతులు పక్షాన నిలబడుతున్న ప్రభుత్వం అని ఆమె స్పష్టం చేశారు....

వైసీపీ శ్రేణులు ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో పడవద్దు

అధికారంలో ఉండగా కనీసం గ్రామాలకు రోడ్లు కూడా వేయలేని

ప్రకాష్ రెడ్డి... అధికారం పోయాక రాజకీయ కక్షలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చాలా గ్రామాలకు రోడ్లు వేశామని.. ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. అలాగే బీటీ రోడ్లు కూడా పెద్ద ఎత్తున మంజూరు చేశామన్నారు. త్వరలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అయితే ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రకాష్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల కనగానపల్లి

మండలం గుంతపల్లిలో వ్యక్తిగత కారణాలతో ఇద్దరు వ్యక్తులు గొడవపడితే. అది పరిటాల కుటుంబం పై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇందులో ఇరు వర్గాలకు గాయాలయ్యాయని.. ఇరువర్గాల మీద కేసులు కూడా పెట్టారన్నారు. అలాంటప్పుడు పరిటాల కుటుంబం ప్రమేయం ఎక్కడ ఉందని ఆమె ప్రశ్నించారు. ప్రకాష్ రెడ్డి ఇంటి వద్దకు కనీసం కుక్కలు కూడా పోలేదని.. వైసీపీ శ్రేణులను తన వైపు తిప్పుకునేందుకు పరిటాల కుటుంబాన్ని మధ్యలోకి లాగుతున్నారని అన్నారు. ప్రకాష్ రెడ్డి ట్రాప్ లో పడితే వైసీపీ శ్రేణులు దెబ్బ తినే అవకాశం ఉందని.. ఆయన కుట్రలను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను అడ్డం పెట్టుకుని మహిళలని కూడా చూడకుండా అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. ఇప్పుడుఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పరిటాల కుటుంబాన్ని లాగుతున్నారని.. మరోసారి ఇలాంటివి జరిగితే ప్రకాష్ రెడ్డి పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు....

కౌలురైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనేప్రభుత్వము తీసుకురావాలి

కౌలురైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ

ఆత్మకూరు : ఆత్మకూరు మండల తహశీల్దార్ ఆఫీస్ ముందర కౌలు రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. కౌలురైతులసమస్యలపైకౌలురైతు సంఘము రాష్ట్రసమితి పిలుపుమేరకు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి వినతిపత్రము అందించారు. ఈసంధర్భంగా కౌలురైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలురైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90 శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతోంది. అన్ని పంటల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ కౌలు వ్యవసాయం రోజు రోజుకు విస్తరిస్తున్నది. మన రాష్ట్రంలో వ్యవసాయమంటే కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుంది. వాణిజ్య పంటలు, ఆహార పంటలు, అపరాలు, ఉద్యాన పంటలు, కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న కౌలురైతులకు మాత్రం ప్రభుత్వంనుండి ఎటువంటి పథకాలు, బ్యాంక్ రుణాలు ఏమి అదంటంలేదు. కనీసం కౌలుగుర్తింపు కార్డులు కావాలన్నా భూయజమాని సంతకం ఉండాలని "ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019"లో నిబంధనలు ఉండడంతో భూ యజమానులు ఎవ్వరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదు. ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారు. కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి, తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి, బినామీదారులకు గుర్తింపు కార్డులు ఇప్పించుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితిల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతున్నది. పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగు భారాలు పెరిగి కౌలు రైతులు అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గంలేక అతి చిన్న వయస్సులోనే



ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మందికి పైగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులే. వ్యవసాయ సంక్షోభం నుండి కౌలు రైతులను రక్షించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. అందువలన ఒక సమగ్రమైన కౌలు రైతుల చట్టం అవసరం. మీరు వెంటనే స్పందించి ఈ కింద తెలిపిన సూచనలను పరిగణలోకి తీసుకుని సమగ్రమైన కౌలురైతుల చట్టం తీసుకొస్తారని వ్యవసాయశాఖా మంత్రివర్యులు అచ్చెన్నాయుడుకీ ఈ మొమరాండము పంపించవలసిందిగా తహశీల్దార్ని కోరారు.

:- డిమాండ్లు -:

గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కౌలుగుర్తింపు కార్డులు జారీ చేయాలి.

గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం సాగు చేస్తున్న భూమి యొక్క

దామాషాన్ని బట్టి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రూ? 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలి.

కౌలుగుర్తింపు కార్డులు పొందలేని కౌలురైతులకు కౌలుమిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంటరుణాలు అందించాలి.

భూమిలేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే రూ౨౦౨౦వేలు పెట్టుబడి సాయం అందించాలి.

కౌలురైతులు పండిస్తున్న అన్ని పంటలకు భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి..

ప్రకృతి విపత్తులు, చీడపీడలు సంభవించి పంటలు దెబ్బతిన్న సందర్భంలో బీమాపరిహారాలు, ఇన్ పుట్ సబ్సిడీలు కౌలు రైతులకే అందించాలి. దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూములను సాగు చేస్తున్న కౌలురైతులందరికీ వ్యవసాయ, ఉద్యాన పథకాలను, బ్యాంకులు ఇచ్చే పంట రుణాలు తదితర పథకాలు వర్తింప చేయాలి. కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఇ-పంటలో నమోదు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించాలి. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు, కౌలురైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలోరైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శివ, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, లలితమ్మ, లక్ష్మీదేవి,రైతులు హనుమన్న, గోవిందు, తొలిసే నాయక్, ఓబులే సు, కె ఈశ్వరయ్య, రమణ నాయక్, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

చీరలో కనిపిస్తే

టార్గెట్ చేసే మృగం

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సమర్పణలో వస్తున్న తాజా చిత్రం శారీ నుంచి ట్రైలర్ వచ్చేసింది. ఈ సినిమాలో కోలీవుడ్ భామ ఆరాధ్యదేవి లీడ్ రోల్ పోషిస్తోంది. కేవలం ఆమె ఫోటోతోనే సినిమాపై అంచనాలు పెంచేసిన వర్మ.. తాజాగా ట్రైలర్‌తో మరింత బజ్ క్రియేట్ చేశారు. ఒక వ్యక్తిపై ప్రేమ మరీ ఎక్కువైతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయి అనే స్టోరీతో ఈ మూవీ తీశారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఫిబ్రవరి 28న తెలుగు, హిందీ, తమిళ, మళయాళ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రముఖ బిజినెస్‌మాన్ రవి వర్మ నిర్మిస్తున్నారు. పలు నిజజీవిత సంఘటనల ఆధారంగా సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' తీశారు. గిరీశ్ కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. ఉత్తరప్రదేశ్‌లో ఎంతోమంది అమాయకమైన మహిళలను హత్యాచారం చేసిన ఓ శారీ కిల్లర్ ఆధారంగా ఈ సినిమా ఉంటుంది. చీరలో ఉన్న అమ్మాయిని చూసి, ఆమెతో ప్రేమలో పడిన తర్వాత ఓ అబ్బాయి జీవితం ఎలా భయానకంగా మారింది అన్నదే ఈ చిత్రకథాంశమని గతంలో యూనిట్ పేర్కొంది.

మరోసారి ఆర్టీసీ బస్సులో 'తండేల్'..



నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన తండేల్ సినిమాను పైరసీ వెంటాడుతూనే ఉంది. ఇప్పటికే నిర్మాతలు బన్నీ వాసు, అల్లు అరవింద్ చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు. కొద్దిరోజుల క్రితమే పలాస నుంచి విజయవాడ వెళ్లిన ఆర్టీసీ బస్సులో ఈ సినిమాను ప్రదర్శించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో చిత్ర యూనిట్ ఫైర్ అయింది. అయితే, తాజాగా మరోసారి ఏపీఎస్ ఆర్టీసీ బస్సులోనే ఈ సినిమాను ప్రదర్శించడంతో ఆ వార్త నెట్టింట వైరల్ అయింది. దీనిపై నిర్మాత బన్నీ వాసు తన సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఫిబ్రవరి 11న విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్లే బస్సులో తండేల్ సినిమాను ప్రదర్శించినట్లు బన్నీ వాసు తెలిపారు. ఆ బస్సుకు సంబంధించిన వివరాలు 5566) షేర్ చేశారు. రెండోసారి ఏపీఎస్ ఆర్టీసీలోనే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో అక్కినేని ఫ్యాన్స్ కూడా ఫైర్ అవుతున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని బన్నీ వాసు కోరారు. 'మా సినిమా పైరసీని రెండోసారి ప్రదర్శించారు. ఎంతో కష్టపడి సినిమా తీశాం. ఇలాంటి పనుల వల్ల చిత్ర పరిశ్రమకు నష్టం జరుగుతుంది. ఎంతోమంది క్రియేటర్స్ శ్రమను అగౌరవపరచడమే అవుతుంది.' అని వాసు పేర్కొన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తండేల్'(%ష్టుఅనవశ్రీ%). అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 7న రిలీజ్ అయింది. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ రావడంతో సినిమా చూసేందుకు ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగింది. ఇలాంటి సమయంలో ఇలా పైరసీని ప్రొత్సాహిస్తే చిత్ర పరిశ్రమకు తీరని నష్టాన్ని తెచ్చినట్లు అవుతుందని చాలామందిలో అభిప్రాయం వ్యక్తమౌతుంది. సినిమా రిలీజైన రెండు రోజుల్లోనే పైరసీ ప్రింట్ బయటకు వస్తే సినిమా మనగుడ ఉండదని కూడా కొందరు హెచ్చరిస్తున్నారు.

ఓటీటీలో 'డాకు మహారాజ్' ఆలస్యం..

ఆ రూల్ పాటిస్తున్న బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ నటించిన చిత్రం 'డాకు మహారాజ్'.. సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇప్పటికే చాలాచోట్ల థియటర్ రన్ ముగిసింది. కానీ, ఓటీటీలో ఎంట్రీ ఎప్పుడు ఉంటుందా అని అభిమానులు ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రేసులో వచ్చిన రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ ఇప్పటికే ఓటీటీలో రన్ అవుతుంది. వెంకటేశ్ సంక్రాంతికి వస్తున్నాం సినిమా కూడా మరో రెండు రోజుల్లో స్ట్రీమింగ్‌కు రావచ్చని చిత్ర యూనిట్ సమాచారం ఇచ్చింది. కానీ, డాకు మహారాజ్ ఓటీటీలోకి అడుగుపెట్టేందుకు మరింత సమయం పట్టేలా ఉంది. డాకు మహారాజ్ ఓటీటీ ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి రెండో వారంలో స్ట్రీమింగ్‌కు వస్తుందని నెట్టింట భారీగా వార్తలు వచ్చాయి. అయితే, అందులో నిజం లేదని తేలిపోయింది. డాకు మహారాజ్ ఓటీటీ రైట్స్ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. కానీ, స్ట్రీమింగ్ వివరాలను ఎక్కడా కూడా ప్రకటించలేదు. అందుకు ప్రధాన కారణం సినిమా నిర్మాతలతో చేసుకున్న ఒప్పందమే అని తెలుస్తోంది. డాకు మహారాజ్ సినిమా విడుదలైన రోజు నుంచి 50 రోజుల థియేటర్ రన్ పూర్తయిన తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలనే ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నిబంధనను చిత్ర యూనిట్ పాటిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు, హిందీ వర్షన్‌లో విడుదలైంది. అయితే, ఓటీటీ కోసం తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్‌లో ఉన్నారు. ఆ భాషలకు సంబంధించిన డబ్బింగ్ పనులు కూడా ప్రస్తుతం జరుగుతున్నాయట. అవి పూర్తి అయ్యేందుకు మరింత సమయం పట్టే ఛాన్స్ ఉంది. ఓటీటీ కోసం మరికొన్ని సీన్లు కూడా అధనంగా జోడించనున్నారని కూడా ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా మార్చి 4న 'డాకు మహారాజ్' ఓటీటీ ఎంట్రీ ఉండొచ్చని తెలుస్తోంది. బాబీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలకపాత్ర పోషించారు. వీరితో పాటు శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా, రిషి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఎస్ఎస్ తమన్ సంగీతమందించగా భారీ బడ్జెట్‌తో నాగవంశీ నిర్మించారు. బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

తండేల్' దెబ్బ

గట్టిగానే ఉంటుంది..

సంక్రాంతి సెలవుల సందడి తర్వాత బాక్సాఫీస్ వద్ద విడుదలవుతున్న పెద్ద సినిమా 'తండేల్' కావడంతో బజ్ బాగానే క్రియేట్ అయింది. 'లవ్ స్టోరీ' చిత్రంతో మంచి విజయం చూసిన నాగ చైతన్యకు ఆ తర్వాత సరైన హిట్ పడలేదు. గతేడాదిలో విడుదలైన కస్టడీ కూడా అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఇండస్ట్రీలో సరైన హిట్ కోసం గత ఐదేళ్లుగా నాగచైతన్య ఎదురుచూస్తున్న సమయంలో దర్శకుడు చందూ మొండేటితో 'తండేల్' కథ సెట్ అయింది. కార్తికేయ 2 విజయంతో పాన్ ఇండియా రేంజ్‌లో ఆయనకు గుర్తింపు దక్కింది. ఆ మూవీ తర్వాతి ప్రాజెక్ట్ ఇదే కావడంతో వీరిద్దరి కాంబినేషన్ తప్పకుండా విజయాన్ని తెచ్చిపెడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. వాస్తవ ఘటనల స్ఫూర్తితో 'తండేల్' స్టోరీని చూపించనున్నారు. ఈ కథలో సాయి పల్లవి ఎంపిక కూడా సినిమాపై మరింత బజ్ క్రియేట్ చేసింది. ఆపై ఈ మూవీ నుంచి విడుదలైన పాటలు, ట్రైలర్ భారీ అంచనాలు పెంచాయి. దానికి తోడు ప్రమోషన్స్ కూడా ఆఖరులో పెంచేశారు. జనాల్లోకి తండేల్ చొచ్చుకుపోయాడు. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం ఎలా ఉంది..? నాగచైతన్య, చందూ మొండేటి ఖాతాలో బిగ్ హిట్ పడిందా లేదా..? రివ్యూలో చూద్దాం.

కథేంటంటే..

శ్రీకాకుళం జిల్లాకు చెందిన 22 మంది మూడు బోట్లలో గుజరాత్ వెరావల్ నుంచి బయలుదేరి చేపల వేట సాగిస్తుండగా పొరపాటున పాకిస్థాన్ ప్రాదేశిక జలాల్లోకి వారు ప్రవేశించారు. అప్పుడు పాక్ వారిని అరెస్ట్ చేసి జైల్లో వేస్తుంది. తండేల్ కథకు ఇదే మూలం.. డి.మత్స్యలేశం గ్రామం నుంచే తండేల్ కథ మొదలౌతుంది. రాజు (నాగచైతన్య), సత్య (సాయి పల్లవి) ప్రేమికులుగానే మనకు పరిచయం అవుతారు. ప్రాణాలకు ఎదురీదుతూ సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులు సురక్షితంగా తిరిగొస్తారనే నమ్మకం ఉండదు. వారు ఎప్పుడైతే తమ ఇంటికి చేరుతారో అప్పుడే కుటుంబ సభ్యులు ఊపిరిపోసుకుంటారు. ఇదే పాయింట్ సత్యలో భయం కలిగేలా చేస్తుంది. తను ప్రేమించిన రాజు చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్తే.. ఏదైనా ప్రమాదం జరగవచ్చని అతన్ని వేటకు వెళ్లొద్దంటూ ఆమె నిరాకరిస్తుంది. అప్పటికే తండేల్ (నాయకుడు)గా ఉన్న రాజు.. సత్య మాటను కాదని వేట కోసం గుజరాత్ వెళ్తాడు. ఇక్కడ నుంచి అసలు కథ మొదలౌతుంది. సాధారణ కూలీగా ఉన్న రాజు తండేల్ ఎలా అయ్యాడు..? వేటకు వెళ్లొద్దని సత్య చెప్పినా కూడా రాజు గుజరాత్‌కు ఎందుకు వెళ్తాడు..? ఈ కారణంతో తన పెళ్లి విషయంలో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది..? అందుకు ఎదురైన కారణం ఏంటి..? వేటకు వెళ్లిన వారందరూ పాక్ చెరలో ఎలా చిక్కుకుంటారు..? రాజు మీద కోపం ఉన్నప్పటికీ వారందరినీ తిరిగి ఇండియాకు రప్పించేందుకు సత్య చేసిన పోరాటం ఏంటి..? చివరగా రాజు, సత్య కలుసుకుంటారా..? అనేది తెలియాలంటే థియేటర్‌కు వెళ్లి 'తండేల్' కథ పూర్తిగా తెలుసుకోవాలి.

ఎలా ఉందంటే

చందూ మొండేటి దర్శకత్వం నుంచి వచ్చిన సినిమాలన్ని కూడా ప్రేక్షకులకు ప్రత్యేకంగానే ఉంటాయి. నాగ చైత్యన్యతో ప్రేమమ్, సవ్యసాచి చిత్రాలను తెరకెక్కించిడంతో వారిద్దరి మధ్య బాండింగ్ ఉంది. అయితే, కార్తికేయ2 సినిమా తర్వాత ఒక బలమైన కథతో దర్శకుడు వచ్చాడు. అందుకు తగ్గట్లుగానే ఒక టీమ్‌ను రెడీ చేసుకుని తండేల్ బరిలోకి ఇద్దరూ దిగారు. అనకున్నట్లుగానే తండేల్ కోసం సాయి పల్లవి, నాగచైతన్య, దేవిశ్రీప్రసాద్, సినిమాటోగ్రఫీ షామ్‌దత్ సైనుదీన్ నాలుగు పిల్లర్లుగా నిలబడ్డారు. శ్రీకాకుళం మత్స్యకారుడిగా నాగ చైతన్య ఇరగదీశాడని చెప్పవచ్చు. తండేల్ సినిమాతో అక్కినేని ఫ్యాన్స్ కాలర్ ఎగరేసుకుని తిరొగచ్చు అనేలా ఉంది. కార్తీక్ తీడ అందించిన కథకు చందు మొండేటి తనదైన స్టైల్లో భారీ ఎమోషనల్ టచ్ ఇచ్చారు. అందుకే చాలామంది సినిమాకు కనెక్ట్ అయ్యారు. ఈ సినిమా నేపథ్యం ఇద్దరి ప్రేమకుల మధ్యనే కొనసాగుతుంది. ప్రియుడికి ఏమైనా అవుతుందేమోననే భయం ప్రియురాలిలో ఆందోళన మొదలౌతుంది. ఆ సమయంలో ఆమె పడే తపన, మానసిక సంఘర్షణ ఎలా ఉంటుందో చూపించడంలో దర్శకుడు పూర్తిగా సక్సెస్ అయ్యాడు. కథలో ఇది జరగవచ్చు అని మనం అంచనా వేస్తున్నప్పటికీ వారి మధ్య వచ్చే భావోద్వేగభరితమైన సీన్లు ప్రేక్షకుడిని కట్టిపడేస్తాయి. ఎక్కడా కూడా కథలో సాగదీతలు లేకుండా సింపుల్‌గానే దర్శకుడు ప్రారంభిస్తాడు. హీరో, హీరోయిన్ల పరిచయం ఆపై వారిద్దరి మధ్య ఉన్న బాండింగ్ ప్రతి ప్రేమికులకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. క్షణం కూడా ఒకరినొకరు విడిచి ఉండలేని పరిస్థితిలో వారు ఉంటారు. అలాంటి సమయంలో కొంత కాలం ఎడబాటు ఏర్పడితే.. ఆ ప్రేమికుల మధ్య సంఘర్షణ ఎలా ఉంటుందో చాలా ఎమోషనల్‌గా దర్శకుడు చూపించాడు. అందుకు తోడు దేవిశ్రీ ఇచ్చిన మ్యూజిక్ కథను మరో లెవల్‌కు తీసుకెళ్తాయి. చిత్ర యూనిట్ మొదటి నుంచి ఇదొక అద్భుతమైన లవ్‌స్టోరీ అంటూ చెప్పారు. వారు చెప్పినట్లుగా ప్రేమికులు అందరూ ఈ కథకు కనెక్ట్ అవుతారు. సినిమా ఫస్ట్ కార్డ్‌లోనే రాజు వద్దని చెప్పిన సత్య.. మరో పెళ్లి చేసుకుంటానని తన తండ్రితో చెబుతుంది. ఆమె అలా చెప్పడానికి కారణం ఏంటి అనేది ఫస్టాఫ్‌లో తెలుస్తుంది. ఇక సెకండాఫ్‌లో పాకిస్తాన్ జలాల్లోకి తండేల్ టీమ్ వెళ్లడం.. అక్కడ వారు పాక్‌కు చిక్కడంతో జైలు జీవితం మొదలౌతుంది. అక్కడ వారి జైలు జీవితం ఎంత దారుణంగా ఉండేదో మన కళ్ళకు కట్టినట్లు దర్శకుడు చూపించడంలో విజయం సాధించాడు. కానీ, కథ మొత్తంలో పాకిస్తాన్ ట్రాకే మైనస్ అని కూడా చెప్పవచ్చు. సెకండాఫ్ అక్కడక్కడా కాస్త స్లో అయినట్లు ఉంటుంది. గత చిత్రాలను మనకు గుర్తు చేస్తూ కొంచెం చిరాకు తెప్పిస్తాయి. అయితే, ఒక పక్క లవ్‌స్టోరీ.. మరో సైడ్ దేశభక్తితో పర్‌ఫెక్ట్‌గా చూపించారు. చివరిగా రాజు, సత్య కలిశాడా, లేదా అనే పాయింట్‌ను చాలా ఎంగేజ్ చేస్తూ అద్భుతంగా చూపించాడు. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా ఉండటంతో ఈ కథలో ఆర్టికల్ 370 రద్దు వల్ల పాక్ జైల్లో వారు ఎలాంటి సమస్యల్లో పడ్డారని చూపారు. ముఖ్యంగా తండేల్ కథలో లవ్‌స్టోరీ ఎంత బలాన్ని ఇస్తుందో.. దేశభక్తి కూడా అంతే స్ట్రాంగ్‌గా ఉంటుంది. పాక్‌కు చెందిన తోటి ఖైదీలతో మన జాలర్లకు ఎదురైన చిక్కులు ఏంటి అనేది బాగా చూపారు.

ఎవరెలా చేశారంటే..

నాగచైతన్య నట విశ్వరూపం చూపారు. గత సినిమాలకు భిన్నంగా ఇందులో ఆయన పాత్ర ఉంటుంది. అందుకు తగ్గట్లుగానే ఆయన తగిన జాగ్రత్తలు తీసుకున్నారనిపిస్తుంది. భాషతో పాటు ఒక మత్స్యకారుడి జీవితం ఎలా ఉంటుదో మనకు చూపించాడు. వాస్తవంగా ఒక సీన్‌లో సాయి పల్లవి ఉంటే అందులో పూర్తి డామినేషన్ ఆమెదే ఉంటుంది. కానీ, నాగ చైతన్య చాలా సీన్స్‌లలో సాయి పల్లవిని డామినేట్ చేశాడనిపిస్తుంది. ఎమోషనల్ సీన్ల నుంచి భారీ యాక్షన్ ఎపిసోడ్ వరకు ఆయన దుమ్మురేపాడని చెప్పవచ్చు. సాయి పల్లవి పాత్ర తండేల్ సినిమాకు ఒక ప్రధాన పిల్లర్‌గా ఉంటుంది. పృథ్వీ రాజ్, నరేన్, కరుణాకరన్, రంగస్థలం మహేష్ తమ పరిధిమేరకు నటించారు. తమిళ నటుడు కరుణాకరన్ పెళ్లికొడుకుగా అందరినీ మెప్పించగా.. మంగళవారం ఫేమ్ దివ్యా పిళ్లై కూడా సాయి పల్లవితో పాటుగా కనిపిస్తూ ఉన్నప్పటికీ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్ సైనుదీన్

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com